# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 20, ఆగస్టు 2022 | 16 పేజీలు


## 'సింగరేణి' భూమి కబ్జాపై ఆరా..?

రంగంలోకి దిగనున్న సింగరేణి ఎస్టేట్, రెవెన్యూశాఖ అధికారులు

తీగ లాగితే కదులుతున్న డొంక..!

'వార్తా' కథనానికి స్పందించిన జిల్లా బాస్



2లో...



**ప్రభాతవార్త ప్రతినిధి, భద్రాద్రికొత్తగూడెం :** సభ్యసమాజం తలదించుకునే సంఘటన శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది. భద్రాచలంలో శ్రీసురక్ష హస్పిటల్ నందు అబార్షన్ వికటించి విద్యార్థిని మృతిచెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం వి.కే.రామవరం గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్థిని పాల్వంచలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. ఆదివాసీ కుటుంబానికి చెందిన విద్యార్థినికి తండ్రి లేకపోవడంతో కుటుంబభారం తల్లిపై పడింది. తల్లికి చేతోడు వాదోడుగా ఉంటూ సెలవు దినాలలో కూలి పనికి వెళ్తూ వచ్చిన డబ్బులతో కళాశాలకు వెళ్తూ ఉన్నత విద్యను అభ్యసిస్తుంది. ఈ క్రమంలో ప్రతి రోజూ తన స్వగ్రామం నుండి ఆటో ద్వారా పాల్వంచ కళాశాలకు వచ్చి వెళ్తుండగా ఆ విద్యార్థినిపై భూక్యా నందా అనే ఒక నయవంచకుడి కన్ను పడింది.



# కీచకుడి వంచనకు.. ఆదివాసీ బిడ్డ బలి

కామవాంఛకు ప్రేమపేరుతో వల

అబార్షన్ వికటించి విద్యార్థిని మృతి

2లో..



ఆదివాసీ సంఘాలు ఆందోళన

నా కూతురి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి : మృతురాలి తల్లి

విద్యార్థిని మృతికి కారణమైన ఆసుపత్రిపై చర్యలు : అసిస్టెంట్ డిఎం అండ్ హెచ్‌వో

నయవంచకుడి ఇంటి ముందు మృతదేహంతో ఆదివాసీల ఆందోళన

చేజారుతున్న శాంతిభద్రతలు

పోలీసుల రంగ ప్రవేశం



నిందితులను పోలీస్ వాహనంలో కోర్టుకు తరలిస్తున్న దృశ్యం

2లో..

## కృష్ణయ్య హత్య కేసులో నిందితుల..

# రిమాండ్

**ఖమ్మం క్రైం/ఖమ్మం రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తమ్మినేని కృష్ణయ్య హత్యకేసులో నిందితులను పోలీసులు కోర్టుకు తరలించారు. ఈ హత్యకేసు విచారణలో ఆది నుండీ గోప్యతనే ప్రదర్శిస్తూ వచ్చిన పోలీసులు మీడియాకు సైతం అరెస్ట్ సమాచారం ఇవ్వకుండానే శుక్రవారం రాత్రి న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. రెండురోజుల క్రితమే నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు రహస్యంగా విచారణ జరిపారు. తమ్మినేని కృష్ణయ్య హత్యకేసులో 8 మందిపై కేసు నమోదు కాగా వారిలో ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు హత్యకు దారితీసిన

అతిగోప్యంగా కోర్టు ఎదుట హాజరు పరిచిన పోలీసులు

మీడియాకు సమాచారం ఇవ్వకుండానే రిమాండ్

భారీ బందోబస్తు నడుమ జైలుకు నిందితుల తరలింపు

నిందితుల జాబితా మార్పుపై అనుమానాలు

**తాడ్వాయి/గుండాల ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం-ములుగు జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతం ఎదురు కాల్పులతో దద్దరిల్లిపోయింది. వీరాపురం అడవిలో తుపాకుల మోతతో అలజడి రేగింది. చాలా సుదీర్ఘకాలం తర్వాత ములుగు జిల్లా, అటు భద్రాద్రికొత్తగూడెం జిల్లా సరిహద్దు ప్రాంతమైన వీరాపురం, దామెరతోగు గుట్టల్లో పోలీసులు, మావోల నడుమ ఎదురుకాల్పులు జరిగాయి. వివరాలలోకి వెళితే.. పోలీసు బలగాలు రెండు రోజుల క్రితం దట్టమైన అడవులకు చేరుకుని మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. తాడ్వాయి మండలంలోని వీరాపురం సమీపంలోని గుట్టలు మావోయిస్టులకు అనువుగా ఉన్నాయని పసిగట్టిన పోలీసులు ఆ దిశగా భారీగా బలగాలను మొహరించాయి. ఈ విషయాన్ని పసిగట్టిన మావోయిస్టులు గుట్టపై మఖాం వేసి ఉండడంతో తప్పించుకునేందుకు వీలు కాలేదు. ఈ క్రమంలో పక్కా సమాచారంతో పోలీసు బలగాలు గుట్టను చుట్టుముట్టాయి. ఇదిలా ఉండగా మావోయిస్టు అగ్రనేతలు, డివిజన్ కమిటీలతో ప్లీనరీ సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. రాష్ట్ర నేత హరిభూషణ్, మరికొందరు ఇటీవల కరోనా మహమ్మారి వలన మృతి చెందడంతో మావోయిస్టు ఉద్యమానికి కొంత విఘాతం కలిగిం ది. ఈ క్రమంలో ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు హరిభూషణ్ స్థానంలో మరొక నాయకుడిని ఎన్నుకునేందుకు గాను అగ్రనేతలు డివిజన్ కమిటీలతో సమావేశమైనట్లు తెలిసింది. ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసులు కాల్పులు జరపడంతో గుట్టపై గల మావోయిస్టులు ఎదురు కాల్పులు జరపడంతో తీవ్ర అలజడి వాతావరణం ఏర్పడింది.

# వీరాపురం అడవుల్లో.. తుపాకుల మోత

2లో..



మొద్దుగుట్టపై మావోయిస్టుల స్థావరాలను చుట్టుముట్టిన పోలీసులు

తప్పించుకున్న అగ్రనేతలు

పోలీసులకు చిక్కిన కిట్ బ్యాగులు, వంట సామాగ్రి

అడవుల్లో మళ్ళీ అలజడి రేపిన తుపాకుల మోత

పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు

# వీరాపురం అడవుల్లో తుపాకుల మోత

(మొదటి పేజీ తరువాయి..)

పోలీసు బలగాలు ఎక్కువ కావడంతో ముప్పు వాటిల్లుతుందని గ్రహించిన మావోయిస్టు అగ్రనేతలు సామాగ్రిని, కిట్ బ్యాగులను అక్కడ వదిలేసి తప్పించుకున్నట్లు తెలిసింది.

**-హోరా హోరీ కాల్పుల నుండి తప్పించుకున్న అగ్రనేతలు**

దట్టమైన అడవిలో పోలీసులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురకాల్పుల నుండి మావోయిస్టు అగ్రనేతలు త్రుటిలో తప్పించుకున్నారు. ఇందులో రాష్ట్ర ఇంచార్జ్ బాధ్యతలు మోస్తున్న పుల్లూరి చంద్రన్న అలియాస్ ప్రసాద్, కంకణాలు రాజిరెడ్డి, మరొక నేత ఉన్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసులు ఎలాగైనా దళాన్ని చుట్టుముట్టి అగ్రనేతలను మట్టు పెట్టాలని పథకం వేశారు. దీన్ని తిప్పికొట్టిన మావోయిస్టులు పోలీసుల కళ్ళముందే సునాయసంగా తప్పించుకున్నారు. కానీ తప్పించుకున్న అగ్రనేతలకుగాయాలు తగిలాయా ..? లేక సురక్షితంగా తప్పించుకున్నట్లా ..? అనే విషయాలు వెల్లడవ్వలేదు.

**-అడవుల్లో మళ్ళీ అలజడి రేపిన తుపాకుల మోత**

ములుగు జిల్లాలోని సరిహద్దు ప్రాంతం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని సరిహద్దు ప్రాంతమైన దామెరతోవు అడవుల్లో మళ్ళీ తుపాకుల మోత మోగాయి. మావోయిస్టులు, పోలీసు బలగాల మధ్యన పెరిగిన హోరా హోరీ కాల్పులతో అటవీ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. ఈ తుపాకుల మోత కాల్పుల శబ్ధం వినపడిన సమీప గ్రామప్రజలు భయపడిపోయారు. సుదీర్ఘమైన 5 సంవత్సరాల తరువాత మళ్ళీ మావోయిస్టులకు ఎదురు కాల్పుల సంఘటన ఎదురైంది. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో అగ్రనేతలు కొందరు హతమయ్యారు. దీంతో మావోయిస్టు ఉద్యమానికి భారీగానే ఎదురు దెబ్బలు తగిలాయి. ఈ క్రమంలో మావోయిస్టుల ఉద్యమం ఢీలా పడిపోయింది. ఉద్యమాన్ని బలోపేతం చేసే నేతలు లేక ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర ఇంచార్జ్ బాధ్యతలు మోస్తున్న చంద్రన్నకు తలనొప్పిగా మారింది. ఇదిలా ఉండగా హరిభూషన్ స్థానం భర్తీ చేయడంలో మరో ఇద్దరు నేతల పేర్లను తెరపైకి వచ్చాయి. యాక్షన్ టీంలకు మిలటరీ ఛీఫ్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర ఇంచార్జ్ మడే చొకారావు అలియాస్ దామోదర్ వ్యవహరిస్తున్నారు. తాడ్వాయి మండలం కాల్లపెల్లి గ్రామానికి చెందిన ఇతను 28 సంవత్సరాలలో కాలంగా మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా పనిచేస్తున్నారు.

# కీచకుడి వంచనకు ఆదివాసీ బిడ్డ బలి

నందా , విద్యార్థిని పక్క గ్రామమైన పకీర్‌తండాకు చెందిన వాడు. ఇతనికి ఇప్పటికే వివాహం అయ్యి ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికి కామవాంఛతో విద్యార్థినిని ప్రేమ పేరుతో పెళ్ళి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వసపరుచుకున్నాడు. అంతేకాకుండా గతంలో మరొక అవాహితతో అక్రమ సంబంధం కొనసాగించడాని పలు ఆరోపణలు ఉన్నాయి. అక్కడితో ఆగకుండా విద్యార్థినిని గర్భవతిని చేశాడు. అమాయకురాలైన ఆదివాసీ విద్యార్థినిని గర్భందాల్చడంతో విషయం తన తల్లికి, బంధువులకు తెలిస్తే పరువు పోతుందని తనకు న్యాయం చేయమని నయవంచకుండైన నందాను వివాహం చేసుకోవాల్సిందిగా ఒత్తిడి చేయడంతో ఇప్పుడే పిల్లలు వద్దని, జీవితంలో స్థిరపడ్డాక వివాహం చేసుకుందామని నమ్మించి గర్భవిచ్చితికి మాత్రలు మింగించాడు. అప్పటికే గర్భం దాల్చి 5 నెలలు కావడంతో విద్యార్థిని ఆరోగ్యం క్షీణించింది. పరిస్థితిని గమనించిన నందా విద్యార్థినిని బుధవారం భద్రాచలంలోని సురక్ష ఆసుపత్రి సిబ్బందిని తన భార్య ఆరోగ్యం బాలేదని, ఆసుపత్రి నందు వైద్యసేవలు అందిచాలని కోరుతూ అతని స్నేహితుల సహకారంతో చేర్పించాడు. అప్పటికే గర్భస్త్రావం అయ్యి రక్తస్త్రావం జరుగుతూ ఆసుపత్రికి వచ్చిన విద్యార్థినిని సురక్ష వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించి వైద్య సేవలు అందించారు. శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న విద్యార్థినిని ఆకస్మాత్తుగా గురువారం సాయంత్రం పిట్స్ రావడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. పరిస్థితిని గమనించిన నయవంచకుడైన నందా అతని స్నేహితులు అక్కడి నుండి పరారయ్యారు. విద్యార్థిని పరిస్థితిని వివరించడం కొరకు భర్తగా చెప్పుకుంటూ ఆసుపత్రిలో చేర్పించిన నందా గురించి ఆరా తీయగా అతని ఆచూకీ తెలియకపోవడంతో విద్యార్థిని తల్లికి సమాచారం అందించారు. తన కుమార్తె యొక్క పరిస్థితిని తెలుసుకున్న తల్లి, కుటుంబసభ్యులు హుటాహుటిన భద్రాచలం సురక్ష ఆసుపత్రికి చేరుకుని 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు.

**-తన కుమార్తె మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి .... మృతురాలి తల్లి**

కుమార్తె ఆరోగ్యం విషమంగా ఉందని తక్షణమే వచ్చి మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్యశాలకు తీసుకెళ్ళాల్సిందిగా భద్రాచలంలోని సురక్ష ఆసుపత్రి సిబ్బంది సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న మృతురాలి తల్లి వరలక్ష్మి మరియు కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం ... తన కుమార్తె గత మూడు రోజుల నుండి ఇంటికి రావడం లేదని, తన కోసం గాలిస్తూనే ఉన్నామని, ఇంతలో ఇటువంటి వార్త వినాల్సి వస్తుందని కల్లోకూడా ఊహించలేదని రోధిస్తూ తన కుమార్తె చావుకు కారకులైన నయవంచకుడు, కీచకుడు అయిన నందాను, అతనికి సహకరించిన స్నేహితులు, ఈ పరిస్థితికి తీసుకువచ్చిన ఆసుపత్రి యాజమాన్యంపైన కఠిన చర్యలు తీసుకుని తన కుమార్తెకు న్యాయం చేయాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తెను మాయమాటలు చెప్పి ప్రేమపేరుతో వచ్చించి గర్భవతిని చేసిన నందాను బహిరంగంగా శిక్షించి మరొక మహిళ ఇటువంటి సంఘటనకు బలికాకుండా బుద్ధిచెప్పాలని, తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన తన కుమార్తెకు అబార్షన్ చేయడం దారుణమని, దీనికి కారణమైన వైద్యులపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆదివాసీ విద్యార్థినికి జరిగిన దారుణ సంఘటనపై జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ సంఘాలు ఆసుపత్రి వద్దకు చేరి దోషులను కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలు అమలు చేయాలని, ఈ సంఘటన ప్రదేశానికి స్థానిక ఐటిడిఏ పీవో వచ్చి పూర్తి విచారణకు ఆదేశించాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి ఫిర్యాదును అందుకున్న పోలీసులు సంఘటన స్థలంకు వచ్చి మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో నాగరాజురెడ్డి తెలియజేశారు.

**-విద్యార్థికి మృతికి కారణమైన ఆసుపత్రిపై చర్యలు**

శుక్రవారం సురక్ష ఆసుపత్రి వద్ద చోటుచేసుకున్న సంఘటనపై జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి దయానందస్వామి ఆదేశాలతో సంఘటన ప్రదేశానికి చేరుకున్న జిల్లా ఉపవైద్యఆరోగ్య శాఖాధికారి రాజ్‌కుమార్ సంఘటన సమగ్ర దర్యాప్తు చేపట్టారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బృణహత్యలపై చేసిన చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా రక్తసంబంధీకులు, తల్లిదండ్రుల అనుమతి లేకుండా విద్యార్థినికి అబార్షన్ చేయడం చట్టరీత్యా నేరంగా భావించి కేసు నమోదు చేసి ఆసుపత్రిని సీజ్ చేశారు.

**-నయవంచకుడి ఇంటి ముందు మృతదేహంతో ఆదివాసీల ఆందోళన**

తమ గ్రామానికి చెందిన యువతికి చెందినటువంటి అన్యాయం మరే యువతికి జరగకూడదని ఉద్దేశ్యం ఆ గ్రామ ప్రజల్లో ఆగ్రహావేశాలను రగిలించింది. భద్రాచలంలోని సురక్ష ఆసుపత్రిలో మృతిచెందిన విద్యార్థిని పోస్టుమార్టం అనంతరం తన స్వగ్రామమైన వీ.కే.రామవరం చేరుకోగానే గ్రామంలోని ప్రజలంతా కులమతాలకు అతీతంగా వయో బేధం లేకుండా స్పందించి నయవంచకుడైన నందా గ్రామమైన పకీర్‌తండాకు మృతిరాలి పార్థివదేహంతో తరలివెళ్ళి కీచకుడి ఇంటి ముందు ఉంచి ఆందోళన చేపట్టారు. విద్యార్థిని మృతికి కారకుడైన నందాను తమకు అప్పజెప్పాలని అప్పటివరకు ఇక్కడ నుండి కదిలే పరిస్థితే లేదని ఆగ్రహావేశాలతో అతని ఇంటిపై దాడికి పాల్పడ్డారు. విషయం ముందే పసిగట్టిన నయవంచకుడైన నందా గ్రామం నుండి పరారయ్యాడు. పరిస్థితి విషమించడంతో ములకలపల్లి పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకుని బాధితులతో చర్చలు జరిపారు. ఇప్పటికే నందాను ఆధీనంలోకి తీసుకున్నామని, అతనిపై కేసు నమోదు చేశామని, అతడు పోలీసు స్టేషన్‌లోనే ఉన్నాడని చెప్పే ప్రయత్నం చేసినా ఆగ్రహావేశాలతో ఉన్న వి.కే.రామవరం ప్రజలు నిందితుడిని తమ సమక్షంలో ప్రవేశపెట్టాలని, లేని సమక్షంలో ఆందోళన విరమించే ప్రసక్తే లేదని భీష్మించుకుని కూర్చున్నారు. శాంతిభద్రతలను అదుపు చేయడం కొరకు ఇట్టి పరిస్థితులపై పోలీసులు పై అధికారులతో సంప్రదిస్తున్నట్లు సమాచారం. వార్త ఇచ్చే సమయం వరకు కూడా ఇంకా ఆందోళన కొనసాగుతూనే ఉంది.

# కృష్ణయ్య హత్య కేసులో నిందితుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి..)

పరిస్థితులు, ప్రోత్సహించిన వ్యక్తులు తదితర అంశాలను విచారణలో అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులో పట్టుబడ్డ ఆరుగురు నిందితులతో పాటు వారికి సహకరించిన మరో ఇద్దరిని కూడా ఈ కేసులో చేర్చారు. నిందితులను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టడానికి ముందే ఖమ్మం కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, ఈ విషయం తెలుసుకున్న మీడియా, ప్రజలు భారీ స్థాయిలో కోర్టు వద్దకు చేరుకున్నారు. రాత్రి 8గంటల సమయంలో ఓ వాహనంలో నిందితులను నేరుగా న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు నిందితులను ఎవరికంటా పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయమూర్తి పి.మౌనిక ఎదుట నిందితులను హాజరుపరచగా 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. తర్వాత నిందితులను భారీ పోలీసు బందోబస్తు నడుమ ఖమ్మం జైలుకు తరలించారు. ఫిర్యాదుదారుడు తమ్మినేని నవీన్ రూరల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై ఇండియన్ పీనల్‌కోడ్‌లోని సెక్షన్లు 148, 341, 132, 302, 149 సెక్షన్ల క్రింద క్రైం నెం/2022 కేసు నమోదైంది. ఈ కేసులో తొలుత 8మందిపై కేసు నమోదు కాగా వారిలో తమ్మినేని కోటేశ్వరరావు, వెల్లంపల్లి నాగయ్యలు పరారీలో ఉన్నారు. ప్రస్తుతం అరెస్ట్ అయిన వారిలో బోడపట్ల శ్రీను, గజ్జి కృష్ణస్వామి, నూకల లింగయ య్య, కన్నెగంటి నవీన్, మాకారపు లక్ష్మయ్య, జక్కంపూడి కృష్ణ, బండారు నాగేశ్వరరావు, షేక్ రంజాన్‌లు ఉన్నారు. అదలా ఉండగా తమ్మినేని కృష్ణయ్య హత్య కేసులో ఏ1గా ఎఫ్ఐఆర్‌లో చేర్చిన తమ్మినేని కోటేశ్వరరావు పేరు ప్రస్తుతం రిమాండ్ రిపోర్టులో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# 'సింగరేణి' కబ్జా భూమిపై ఆరా..?

**కొత్తగూడెం, ఆగష్టు 19 – ప్రభాతవార్త:**



'సింగరేణి' సంస్థకు చెందిన కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేసిన వారిపై అధికారులు ఆరా తీసేందుకు రంగం సిద్దమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ భూమిపై మున్సిపల్ మహిళా కౌన్సిలర్ల భర్తలే కీలకం కావడంతో వారి వివరాలు సేకరించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించిన రూ.2 కోట్ల భూ కుంభకోణం వ్యవహారం మలుపు తిరుగుతోంది. వార్తా దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన 'సింగరేణి భూమిపై రాబంధులు' అనే శీర్షికకు కలెక్టర్ స్పందించినట్లు తెలుస్తోంది. సీఎంపీఎఫ్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలం సింగరేణిదేనని భావించిన రెవెన్యూ అధికారులు ఈ భూమి స్వాధీనానికి వెనుకబడుగు వేస్తూ వస్తున్నారు. ఈ నేపద్యంలోనే కబ్జాకు గురైన రూ.2 కోట్ల భూ వివాదంపై సింగరేణి ఎస్టేట్ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ప్రస్తుతం సీఎంపీఎఫ్ కార్యాలయం వెనుక కబ్జాకు గురైన ఖాళీ స్థలం ప్రభుత్వం ఆధీనంలోనిదేనని సింగరేణి కార్యాలయాలు, క్వార్టర్లు, వాటి పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాలు సింగరేణి ఆధీనంలోనే ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. తెలుకుట్టిన దొంగల్లా భూ బకాసరులు ఉంటే కబ్జాకు గురైన రూ.2 కోట్ల భూమి ప్రభుత్వానిదే అని పలువురు చెప్తున్నారు. అయితే ఈ భూమికి సంబంధించి అది ప్రభుత్వ భూమే అని సింగరేణి ఎస్టేట్ అధికారులు ధృవీకరించినట్లు తెలుస్తోంది. అసలు ఆ భూమి ప్రభుత్వానిదా... లేక సింగరేణికి చెందినదా అనే పూర్తి వివరాలు సేకరించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. శనివారం నాడు కబ్జాకు గురైన భూమిలో ప్రభుత్వం తరపున హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. ఈ భూకబ్జా బట్టబయలు కావడానికి మున్సిపాలిటీ ఆధిపత్య పోరు ఒక కారణమా..? రెవెన్యూ శాఖ అధికారులకు అడ్డుపడుతున్న నాయకులు ఎవరు..? అనే కోణాల్లో పూర్తి విచారణ జరగనుంది. సింగరేణి ఎస్టేట్ నుంచి రెవెన్యూశాఖకు పూర్తి వివరాలు అందించారా.. లేదా..? అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అయితే దర్జాగా కోట్ల విలువైన భూమిని కాజేయడానికి సదరు కబ్జాదారుల వెనుక ఉండి నడిపించే అదృశ్యశక్తి ఎవరనేది ఈ విచారణలో తెలియాల్సి ఉంది.

# ప్రసూతి వార్డులోని బాలింతలకు పండ్లు పంపిణీ

**ఖమ్మం ప్రభాతవార్త ఆగష్టు 19**

భారత స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి ప్రసూతి వార్డులోని బాలింతలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాతా శిశు కేంద్రంలోని కుటుంబ నియంత్రణ, ఎఎన్సీ ఓపి, స్కానింగ్ గదులను పరిశీలించారు. ఎంతమంది వస్తున్నది, ఏఏ సేవలు అందిస్తుంది అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డుల్లో బాలింతలను వైద్య



సేవల గురించి భోజనం గురించి, సిబ్బంది పట్టింపు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో ఆసుపత్రిలో సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులు సేవలు చాలా బాగున్నట్లు, వైద్యం మంచిగా అందుతున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో వారికి కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డిస్తూ వారితో తానూ భోజనం చేశారు. అనంతరం రేడియాలజీ సర్వీసుల విభాగ భవన నిర్మాణ పనులు పరిశీలించారు. పనులు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ఎంఒ డాక్టర్ శ్రీనివాసరావు, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







**కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

కామేపల్లి అవధూతేంద్ర సరస్వతి స్వామి స్మృతి మందిరంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేడుకల సందర్భంగా రుక్మిణీ సహిత రాధాకృష్ణుల కళ్యాణం భక్తుల భగవనామస్మరణ మధ్యలో నిర్వహించారు. శ్రీకృష్ణజన్మాష్టమి విశిష్టతను అర్చకులు సాయి రామకృష్ణ వివరించారు. అనంతరం యువకులు ఆనంద ఉత్సవాలతో వుట్లు కొట్టి భక్తిని చాటుకున్నారు. గ్రామంలో చిన్నారుల గోపిక, చిన్నికృష్ణ వేషధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ, గొట్టిపర్తి నాగభూషణం, నర్సింహాశర్మ, హన్మంతరావు, ఎరుగు సైదులు, పేరసాని సందీప్, కృష్ణ, నాగయ్య, అమిరిబోయిన తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యం సాధిస్తాం: అల్లిక



**తిరుమలాయపాలెం ఆగస్టు 19 ప్రభాతవార్త**

రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనులంతా ఏకం కావాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ నూతన కార్యాలయాన్ని శుక్రవారం ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో అల్లిక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటికి బహుజనుల బ్రతుకులు మారలేదని, అధిపత్య కులాల పార్టీలు బహుజనులను ఓట్లు వేసే యంత్రాలుగానే పరిగణిస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు కావస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమయ్యారని, దేశ సంపదను మొత్తం కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. బహుజనులకు న్యాయం చేయలేని ఆధిపత్య కులాల పార్టీల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలంతా బయటికి వచ్చి బహుజన రాజ్యాన్ని ఎన్నుకోవాలన్నారు. వడ్డించేవాడు మనవాడైతే వరుసలో చివరాఖరున కూర్చున్నా అందే ఫలాలు అందుతాయని రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో నీలి జెండాను ఎగురవేసి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. బహుజనుల బ్రతుకులు మార్చేందుకు తన ఆరున్నర సంవత్సరాల సర్వీసును తృణప్రాయంగా వదులుకున్న డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో మన ఓట్లు మనమే వేసుకుని మన రాజ్యం సాధించేందుకు ప్రతి బీఎస్పీ కార్యకర్త నడుం బిగించాలని కోరారు. కాగా ఈ సమావేశంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు బీరోలు పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వెన్నబోయిన రమేష్, పైనంపల్లి గ్రామ వార్డు సభ్యులు నవిలేబాబు, కొలిచలం శ్రీనుతో పాటు అనేక మంది మహిళలు, యువకులు, బీఎస్పీలో చేరగా వారికి నీలి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా బీఎస్పీ మండల అధ్యక్షుడుగా వెన్నబోయిన రమేష్‌ని నియమించారు. తొలుత మహిళలు నృత్యం, కోలాటం, నడుమ పార్టీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ మట్టే గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి పి.సి.వీరస్వామి, కొమ్ము పూలే, బోడ్డు బాబురావు, రజనీ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చండి



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలని గీత కార్మికుల సొసైటీ చైర్మన్ తాళ్ళ మల్లయ్య గౌడ్ శుక్రవారం పేర్కొన్నారు. సుబ్లేడ్ గ్రామంలో జరిగిన గీత కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ.... సుబ్లేడ్ గ్రామ నివాసి స్వాతంత్ర్య సమరయోదులు షక్షయబుల్లా ఖాన్ అప్పటినిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తూ ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారని నిజాం రాజు సయ్యుబుల్లాఖాన్ 28సంవత్సరాల వయస్సులో అతి కిరాతకంగా హింసించి హత్య చేశారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి నడయాడిన నేల సుబ్లేడ్ గ్రామాన్ని ముఖ్యమంత్రి స్వయబుల్లాఖాన్‌పేరు మీద మండల కేంద్రంగా గుర్తించాల కోరారు. గతంలో సుబ్లేడ్ గ్రామం పిర్కాగా చుట్టుపక్కల గ్రామాలకు సేవుల అందించిందని సుబ్లేడ్ గ్రామంలో ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికి కొనినన ఉన్నాయని ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సాధన కమిటీ ఉపాద్యక్షులు గంధసిరి సత్యం గౌడ్, శ్రీరాములు, తాళ్ళ యాదగిరి, తాళ్ళ వెంకన్న, ముఖ్య అతిథిగా గోపగాని శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

# పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జేడీఏ, శాస్త్రవేత్తల బృందం

**కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

చీడపీడల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలను చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయనిర్మల, కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తలు కె.హేమంత్‌కుమార్, కె.రవికుమార్ కోరారు. క్షేత్ర పర్యటనలో భాగంగా కామేపల్లి మండలంలో శుక్రవారం పర్యటించారు. మండల పరిధిలోని లింగాల, తాళ్ళగూడెం, టేకులతండా తదితర గ్రామాల్లో పత్తి, వరి పంటలను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులల్లో ఆశించిన చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులను కోరారు. పత్తి పంటలో ప్రస్తుత వాతావరణంలో పిండినల్లి, పెనుబంక, పచ్చదోమ పలు తెగుళ్ళను గమనించి వాటి నివారణకు పిండినల్లికి అయితే ప్రొపెనోఫాస్ 3మిల్లీలీటర్లు, లేదా ఎసిపేట్ 2గ్రాములు ఒకలీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, పేనుబంకకు కు ఎసిటామిప్రైడ్ 0.2గ్రాములు లేదా పిప్రోనిల్ 2మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లేదా థయోమిథాక్సామ్ 0.2గ్రాములు లేదా డల్ఫోక్సాఫోర్ 0.75మిలీ లీటర్ నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారి చేయాలన్నారు. రసం పీల్చు పురుగులు రాకుండావయ్యారి భామ, తుత్తురు బెండ లాంటి కలుపు మొక్కలను చేను చుట్టూ లేక ఉండాచూసుకోవాలని, పంటలను కలుపు లేకుండా శుభ్రంగా చూసుకోవాలని సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన క్షేత్రప్రదర్శనలైన భాస్వరం ఎరువును కలిగించు బ్యాక్టీరియా వల్ల ఉపయోగం, వరి వెదజల్లు పంట సాగు విధానాలను పరిశీలించారు. లింగాల రెవిన్యూ గ్రామంలో వ్యవసాయ విస్తరణాధికారులు నమోదు చేసిన పంటలను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించి రైతులందరూ వారు సాగు చేసిన పంటల వివరాలను, పంటల రకాలను, పంటల నీటి వసతులను వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి పంటలను ఆన్‌లైన్‌లో పొందు పరుచుకోవాలని సూచించారు. పాతలింగాల రైతువేదిక ప్రాంగణంలో మొక్కలు కూడా నాటారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు కె.ప్రతిభ, పి.వేదిత, రైతులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాంరెడ్డి సుధాకర్‌రెడ్డి, చెరుకుమళ్ల బుచ్చయ్య, తుమ్మలపల్లి వీరయ్య, భూక్యా సోమ్లా, చెరుకుమళ్ళ రాంబాబు, వెంకటరాం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి

**కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**



విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి చెంది సుమారు రూ.3లక్షల మేర నష్టం వాటిల్లిన సంఘటన కామేపల్లి మండలం నెమలిపురిలో చోటు చేసుకుంది. బాధిత రైతుకుటుంబీకులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... సర్పంచ్ భూక్యా విజయమోహన్‌కు చెందిన రెండు పాడి గేదెలు మేత కోసం నెమలిపురి రెవిన్యూ పరిధిలోని బుచ్చమ్మ కుంట ప్రాంతంకు గురువారం వెళ్లగా కిందికి వాలి ఉన్న విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ప్రభుత్వం నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని సర్పంచ్ విజయమోహన్, రైతులు, గ్రామస్తులు శుక్రవారం డిమాండ్ చేశారు. విద్యుత్ తీగలు కిందకు వాలి ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని వారు ఆరోపించారు. బాధ్యులైన ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బందిపై తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

### ముగ్గుల పోటీలు, కృష్ణుని వేషధారణతో శుభాకాంక్షలు



**బోనకల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

బోనకల్ మండల పరిదిలోఆళ్ళపాడు గ్రామంలో కూరకుల వెంకయ్య, ఐఎఫ్ఎస్ జడ్పీఎస్ హైస్కూల్‌లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా కృష్ణాష్టమి శుబాకాంక్షలతో హైస్కూల్ పిల్లలతో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలతో పాటు కృష్ణునివేషధారణతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీచర్లు సుభాని, పుష్పవల్లి, శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఏఎస్ఏజీ కిట్ల పంపిణీ



**బోనకల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోనఇ రక్తహీనతను అధిగమించాలని చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చిన్నారులు యుక్త వయస్సు ఉన్న బాలికలు రక్తహీనతను అధిగమించేందుకు ప్రభుత్వంఏఎస్ఏజీ కిట్టులను ఐసీడీఎస్, సీడీపీవో శారద, శాంతిల ఆద్వర్యంలో పంపిణీ చేశారు. ఎంపీడీవో వేణుమాదవ్, జిల్లా బాలికల సంరక్షణ అధికారి విష్ణు వందన మాట్లాడతూ.... మానసిక వికలాంగుల శాంతి నిలయంలో ఐసీడీఎస్ ఆద్వర్యంలో యుక్త వయస్సు బాలికలకు రక్తహీనతను అఘిగమించేందుకు ఏఎస్ఏజి పథకం కింద డ్యూక్ బ్యాగులల్లో 500గ్రాముల నెయ్యి, 5కేజీల గోదుమలు, 1కేజీ ఖర్జూరం, 750గ్రాముల ప్రొటీన్స్ బిస్కెట్లు, ఐరన్ జింక్ కాలుష్యం మల్టీ విటమిన్ టాబ్లెట్‌లను అందించారు. 14సంవత్సరాలలోపు దివ్యాంగుల పిల్లలకు బాలికలకు పోషకాహార లోపం వలన సరైన ఎదుగుదల లేకపోవడం అనారోగ్యానికి గురి కావటం జరుగుతుందన్నారు. అనంతరం వికలాంగుల పిల్లలకు పాలు, పండు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రావూరి రాదిక, ఎంపీడీవో వేణుమాదవ్, ఎస్సై కవిత, ఏసీడీపీవో కమలప్రియ, సూపర్‌వైజర్ రమాదేవి, సరనపంచ్ సైదానాయక్, వైస్ ఎంపీపీ రమేష్, అంగన్వాడీ టీచర్లు రమ, శివ, నాగేంద్ర, విజీఎస్, కంప్యూటర్ ఆపరేటర్లు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా విజయలక్ష్మి వర్ధంతి -ఐద్వా

*భద్రాచలం ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వట్టికొండ విజయలక్ష్మి వర్ధంతి సభ 20వ రాజుపేటలో డి.సీతలక్ష్మి అధ్యక్షతన జరిగిన, సున్నం గంగ మాట్లాడుతూ విజయలక్ష్మి గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఎంతో మందికి సహాయపడ్డారు. అలాగే ఐద్వాలో కూడా ప్రతి కార్యక్రమంలో ముందు ఉండే వారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అందరూ ఐక్యంగా ఉండి పని చేయాలని వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం.జాన్సి, హేమలత, కే.చుకుమ్మ, రమణ, రుక్మిణీ, చోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం పురవీధుల్లో ర్యాలీగా నిర్వహించారు. అదేవిధంగా అకాల మరణం చెందిన ప్రసాద్ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న వెంకన్నకు రూ.3వేలు, వరద బాధితులకు కొందరు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

## న్యూసెంచరీ హై స్కూల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*

భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల న్యూ సెంచరీ హై స్కూల్ (రైన్బో) పాఠశాలలో శుక్రవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణ వేసి చేసిన అల్లరి చేష్టలతో ఎంతగానో అలరించారు. అనంతరం విద్యార్థులతో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఆసిక్(లైక్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులతో ఇటువంటి కార్యక్రమాలు చేయించడం ద్వారా వారిలో మత సామరస్యాన్ని పెంపొందింపవచ్చునీ విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించి పాఠశాల ప్రాంగణంలో కోలాహలం నెలకొంటుంది అని కరస్పాండెర్ అసిక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గిరిజన సర్పంచ్ అని చిన్నచూపు

### -పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



గిరిజన మహిళా సర్పంచ్ అని అధికారులు చిన్నచూపు చూడడం సర్పంచ్‌కు కనీస గౌరవం ఇవ్వని అధికారుల ప్రవర్తన భాదించిందని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆరోపించారు. పర్ణశాల గ్రామపంచాయతీలో శుక్రవారం దుమ్ముగూడెం మండల తహసిల్దార్ సిబ్బంది పెసా గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో ఇటీవల సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా నష్టపోతున్న రైతులను గుర్తించి డిజైన్ మార్చడం వలన ఆ రైతులను నష్టపరిహారం జాబితా నుండి తొలగించినట్లు తహసిల్దార్ గ్రామసభలో తెలిపారు. తొలగించిన పేర్లు చదువుతుండగా సంబంధిత రైతులు ఎవరూ లేకపోవడం ఒక కొసమెరుపుగా అయ్యింది. దీంతో సర్పంచ్ వరలక్ష్మి జోక్యం చేసుకుని సీతమ్మసాగర్ వల్ల నష్టపోతున్న రైతుల జాబితాను డిజైన్ మార్చడం వలన తొలగిస్తున్నట్లు ముందుగా సమాచారం అందించకపోవడం విచారకరమని తెలుపుతున్న సమయంలోనే గ్రామసభను ముగించుకుని అధికారులు వెళ్ళిపోవడం స్థానిక సర్పంచ్‌కు ఇచ్చిన గౌరవం ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. ఇటీవల గోదావరి వరదలకు తీవ్రంగా నష్టపోయిన కొంతమంది బాధితులకు ప్రభుత్వం అందించే రూ.10వేల నష్టపరిహారం అందలేదని, సర్వే నిర్వహించే క్రమంలో స్థానిక సర్పంచ్‌ను సంప్రదించకుండా కనీసం సమాచారం ఇవ్వకుండా తప్పుడు కడకలుగా నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని ఆమె ఆరోపించారు.

**-తహసిల్దార్ చంద్రశేఖర్ వివరణ**

పర్ణశాల గ్రామపంచాయతీ మోసం సర్పంచ్ వరలక్ష్మిని నేనేమీ అవమాన పరచలేదని, ఇటీవల గోదావరి వరదల సమయంలో పర్ణశాల గ్రామపంచాయతీకి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేరే మండలానికి చెందిన తహసిల్దార్ సిబ్బంది సర్వే చేసి నష్టపోయిన బాధితుల జాబితాను ఇచ్చారని, ఆ జాబితానే ఉన్నతాధికారులకు పంపించామని, ఇందులో మా తప్పేమి లేదని, ఎవరైనా కొంతమంది బాధితులకు ప్రభుత్వం సహాయం అందకపోతే వారి జాబితాను కూడా ఉన్నతాధికారులకే పంపుతామని ఆయన అన్నారు. సీతమ్మసాగర్ పనులు పర్ణశాల వద్ద సీతమ్మవారి నారచీరల ప్రదేశంలో డిజైన్ మారినందు వల్ల కొత్త సర్వే ప్రకారం నష్టపోయిన రైతుల జాబితాను, గతంలో సర్వే ప్రకారం నష్టపోయిన రైతుల జాబితాలను గ్రామసభలో ప్రకటించేందుకే పెసా గ్రామసభ నిర్వహించామని, తాము ఎవ్వరిని అవమాన పరచలేదని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు.

# మండలంలో గోదావరి ముంపు బాధిత గ్రామాలుగా గుర్తించాలి

### -బూర్గంపహాడ్ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరద ముంపు గ్రామాలను తక్షణమే గుర్తించి 2013 భూసేకరణ చట్టం కింద నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముంపు గ్రామాల జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం నుండి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సభ్యులకు దండలు వేసి దీక్ష శిబిరాన్ని చెన్నం సత్యనారాయణ, చెన్నం ప్రసాద్, సంఘీభావం తెలిపిన గ్రామ సర్పంచి సరిపురపు స్వప్న, మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహారావు, టిఆర్ఎస్ యువజన నాయకులు గోనెల నాని, మైనార్టీ నాయకులు సరఫరాజ అలీ, బీసీ నాయకుడు దాసరి సాంబ, ఆటో యూనియన్ అధ్యక్షులు కన్నా శ్రీను, చిప్పా రాజు, దుద్దుకూరి రాజా, బిజెపి మండల అధ్యక్షులు చుక్కపల్లి బాలాజీ, బిజ్జం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోతు రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పూలపల్లి సుధాకర్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ముివ్వా వెంకటేశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కాకరల ప్రతాప్, మాజీ ఉప సర్పంచ్ షేక్ దస్తగిరి, అలవాల సీతారామరెడ్డి, ఐటిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, ఎడమ కంటి పిచ్చిరెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్, బాబు రాయుడు, తోక సతీష్‌లు ప్రారంభించారు. మహిళలు రాజకీయాలకు అతీతంగా రాజకీయ నాయకులు అన్ని పార్టీలు సంఘీభావం తెలిపారు. ముంపు గ్రామాలను తక్షణమే గుర్తించి నష్టపరిహారం అందే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని దీక్షలకు సామాజిక సేవ కార్యకర్త నవీన్ బాబు ఆర్మీ అధినేత మద్దతు తెలిపి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ్ గాంధీతో పాటు తను కూడా దీక్షలకు మద్దతుగా ఉంటానని ఏళ్ల నుండి కొనసాగుతున్న సమస్యను పరిష్కరించే దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని నవీన్ బాబు కోరారు. అనంతరం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం యువజన నాయకులు బట్ట విజయ గాంధీ దీక్షలకు మద్దతు తెలిపి తాను కూడా దీక్షలో కూర్చుంటానని హామి ఇచ్చారు. జేఏసీ కన్వీనరన కెవి.రమణ, ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, సభ్యులు రాయల వెంకటేశ్వర్లు, గోలుకొండ ప్రభాకర్, మహమ్మద్ మున్న, సోము, రాజేశ్వర్ రెడ్డి, మాడిశెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



*చర్ల ప్రభాతవార్త :* కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం చర్ల మండలంలో ఘనంగా జరిగాయి. కుదునూరు గుంపెనగూడెం గొల్లకట్టలో ఈ వేడుకలు జరిగాయి. గుంపెనగూడెం యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తహసీల్దారు భరణిబాబు పాల్గొని ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంబించారు. గ్రామ పెద్దలు నక్కిబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గొల్లకట్ట గుంపెనగూడెం గ్రామాలలో సాయంత్రం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిచారు.

## దుమ్ముగూడెం, పర్ణశాల పీహెచ్‌సీల పరిధిలో ఫ్రైడే, డ్రైడే

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*




మండల పరిధిలోని దుమ్ముగూడెం, పర్ణశాల పిహెచ్‌సీల పరిధిలో ఉన్న గ్రామాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు దుమ్ముగూడెం మెడికల్ ఆఫీసర్ డా.బాలాజీనాయక్ తెలిపారు. గౌరవరం ఆశ్రమ పాఠశాలలో డా.వసుంధర ఆధ్వర్యంలో వైద్యశిభిరం నిర్వహించామని, ఆశ్రమ పాఠశాలలో జ్వరంతో బాధపడుతున్న విద్యార్థినికి రక్తపూత సేకరించి మందులు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే గ్రామంలో నిల్వ ఉంచిన నీటిని తొలగించి యాంటీ లార్వా మందును పిచికారి చేశామని ఆయన తెలిపారు. లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వైద్యశిభిరంలో దోమల మందు పిచికారి, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కన్నాపురం గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది సర్వేను డా. బాలాజీ నాయక్ పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.






# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**ఎర్రుపాలెం,ఆగస్టు 19, ప్రభాతవార్త :** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం అమలాపురంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు దేవాలయంలోని గోశాలలో విరాజిల్లుతున్న శ్రీకృష్ణ పరమాత్మునికి 21కళశాలతో శ్రీకృష్ణునికి పంచామృతాభిషేకం నిర్వహించి తులసి, పుష్పాల తోటి అలంకరించి స్వయంగా భక్తులతోటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం అర్చకులుఉప్పల సుదర్శనశాస్త్రి,అర్చకులు ఉప్పల రాజీవ్‌శర్మల ఆద్వర్యంలో వేదపండితులు ఆర్ విజయ్‌కృష్ణ, అనంతశైనాచార్యులు, సాయి అభిలాష్ వారి మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ ఉప్పల కృష్ణమోహన్‌శర్మ, ఆలయ పర్యవేక్షకులు బి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ డి సోమయ్య, అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన్న, కృష్ణాష్టమి వేడుకలు





**బోనకల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** మండలంలో శుక్రవారంగోవిందపురం ఎస్సీ కాలనీ 1వ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ హెచ్ విజయ ఆద్వర్యంలో చిన్నారులకు ఇరుగు గోపి, వాణిశ్రీ వారి కుమారుడుకి అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ విజయ మాట్లాడుతూ.... చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తుననన పిండి ప్రతి రోజు చిన్నారులకు వండి తినిపించాలని, ఈ పిండిలో పోషక విలువలు ఎక్కువగా ఉండటంతో చిన్నారులు మంచి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. 75వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా చిన్నారులకు జాతీయ జెండా గురించి తెలిపారు. అనంతరం ఆటల పోటీలు కుర్చీలు ఆట రన్నింగ్ అనేక రకాల ఆటలు పిల్లల చేత ఆడించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారులకు కృష్ణుడు అవతారంతో మందతేజ్‌రిత్విక్ గాందీజీ అవతారంలో వెషదారణలు, రాదిక అవతారంతో జట్టెం శ్రావణిని బ్యుల అక్షిత్ అక్యుర నందన్ ఈ కార్యక్రమంలో మహిళలు, మంద కరుణ, మంద సుమంత, ఇరుగు ప్రభావతి, ఆదూరి దీప్తి, కొత్తపల్లి యశోద,ఏసుపోగు విజయ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఎంపీడీవోగా అనురాధ

**మధిర,ఆగస్టు19, ప్రభాతవార్త :** విద్యా శాఖలో జరిగిన సాధారణ బదిలీలో భాగంగా మధిర సబ్ డివిజనల్ ఇంజనీర్ (ఎడీఈ)గా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న ఏం అనురాధ రానున్నారు. ప్రస్తుతం మధిర ఏడిఈగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిసునతన్నటెక్నికల్ ఏడిఈ సుధాకర్,ఖమనమం ఎస్సీ కార్యాలయంలో తన యాధాతద బాద్యతలను నిర్వహించనున్నారు. మధిర సబ్ డివిజనల్ పరిధిలో కొత్తగాఏర్పాటు చేసిన మామునూరు సెక్షన్‌కు ఏఈగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న ఆర్ శ్రీనివాస రావు, నియమితులైయ్యారు. మధిర టౌన్‌గా జనగాం జిల్లా నుండి ఎస్ అనిల్‌కుమార్ రానున్నారు. ఇప్పటివరకు టౌన్ ఎఈగా అదనపు బాధ్యతలు రూరల్ ఏఈ నాగేశ్వరరావు నిర్వహిస్తున్న సంగతి విధితమే. అలాగే త్వరలోనే విద్యుత్ శాఖలో ఖాళీలుగా ఉన్న పలు పోస్టులను బదిలీల రూపంలో భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## హైటెక్ బస్సులలో ఐటిమ్స్ ఏర్పాటు

**మధిర,ఆగస్టు19, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసీ మధిర డిపో నందు హైటెక్ బస్సులలో నూతనంగా ఐటిమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని డీఎం దేవదానం శుక్రవారం తెలిపారు. ఈ విధానంలో టికెట్ తీసుకొనే ప్రయాణీకులు (క్యాష్‌లెస్) ఫోన్ పే, గూగుల్ పే, పెటీఎం ద్వారా టికెట్ అమౌంట్ చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. మధిర పరిసర ప్రాంత ప్రయాణీకులు ఈ సదావకాశం సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు. ఈ కార్యక్రమంలో మధిర ట్రాఫిక్ ఇన్సిపెక్టర్ హుస్సెన్, ట్రాఫిక్ ఇన్‌చార్జి టీసీఎన్ రెడ్డి, ఖమ్మం రీజినల్ కోర్ గ్రూప్ ఇన్‌చార్జి బి రమేష్‌రెడినడ, మధిర సిస్టం సూపర్‌వైజర్ ఎం సురేష్‌బాబు, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్దులకు పండ్లు, స్వీట్లు పంపిణీ

**ఎర్రుపాలెం,ఆగస్టు 19, ప్రభాతవార్త :**



ఐసీడీఎస్ ఆద్వర్యంలో మండల పరిధిలోని ఎర్రుపాలెం గ్రామంలోని కరుణ నివాస్, జమలాపురం గ్రామంలోని బాలాజీ భవనంలో వృద్ధ ఆశ్రమంలోని వృద్దులకి శుక్రవారం తహాశీల్దార్ తిరుమల చారి, ఎంపీడీవో బి శ్రీనివాసరావు, సీడీపీవో శారద, శాంతి, ఏసీడీపీవో కృష్ణశ్రీ ల ఆద్వర్యంలో స్వీట్లు, పండ్లు పంపిణీచేశారు. వృద్దులకు ఇలాంటి కార్యక్రమాలు చేయటం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆనాటి స్వతంత్ర ఉద్యమంను చూసిన వీరిని సన్మానించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, తహాశీల్దార్ తిరుమలచారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎర్రుపాలెం గ్రామపంచాయితీ సర్పంచ్ మొగిలి అప్పారావు, ఐసీడీఎస్ సీడీపీవో శారద, శాంతి, ఏసీడీపీవో కృష్ణశ్రీ, సూపర్‌వైజర్ శశి,కార్యదర్శులు నాగేశ్వరరావు,సురేష్ బాబు, జమలాపురం, ఎర్రుపాలెం ,రేమిడిచర్ల, రామాపురం అంగన్వాడీ ఉపాద్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం,ఆగస్టు 19, ప్రభాతవార్త :** సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. ముందుగా జమలాపురం గ్రామంలో అయిలూరి అశోకరెడ్డి (లేటు) కుమార్తె కావ్యరెడ్డి ప్రధానం ఎర్రుపాలెం కామిశెట్టి శ్రీనివాసరావు కుమార్తె సితారల కార్యక్రమాల్లో పాలొనగని ఆశీర్వదిం చారు. విలేకర్ గంధం శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి ఇటీవలే కాలికి దెబ్బతగిలి రెస్ట్ తీసుకుంటున్న పెగళ్ళపాడు సర్పంచ్ భరనత సగ్గుర్తి వెంకటనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి, భూషిపల్లి వెంకటరెడ్డి ఎవి కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకటనర్సయ్య, కోటపాటి పాండురంగారావు, షేక్ జానీభాషా, దేవరకొండ శ్రీను, కోటపాటి పూర్ణ, లింగాల నాగేశ్వరరావు, గుడేటి బాబు, దేవరకొండ ఏడుకొండలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ



**బోనకల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** శాంతినిలయంలో మహిశా శిశు సంక్షేమ శాఖ ఆద్వరనయంలో 75వ స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవాల సందర్భంగా శుక్రవారం బోనకల్ శాంతినిలయంలో దివ్యాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 14సంవత్సరాలలోపు దివ్యాంగ బాలికలకు యుక్త వయస్సు బాలికల పథకం (ఎస్ఎజి) క్రింద కిట్స్ 7గురు పిల్లలకు పంపిణీ చేశారు. ఒక్కొక్క కిట్‌లో జాబ్‌బ్యాగ్, 500గ్రాంల నెయ్యి, 5కేజీల గోదుమలు, ఖర్జూర 1కేజీ, ప్రొటిన్ బిస్కెట్ 750గ్రాంలుఐరన్‌జింక్ సిరప్ 800గ్రాంలు, కాల్షియం, మల్టివిటమిన్ మొత్తం 90కిట్స్‌లో ఉన్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాధిక, ఎంపీడీవో వేణుమాదవ్, సర్పంచ్ సైదానాయక్, ఎంపీపీ రమేష్, ఎస్సై కవిత, సీడీపీవో శారద,శాంతి, ఎసీడీపీవో కమలప్రియ, డీసీపీవో విష్ణువందన, పీవోఐసి సోని, సూపర్‌వైజర్ పి రామారావు, మండల లెవల్ అధికారులు, ఎం రమాదేవి, శివనాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి పూజలు



**బోనకల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఆంజనేయస్వామి ఆలయం నందు కృష్ణాష్టమి పూజలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బోనకల్ ఎస్సై తేజవత్ కవిత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో గోపూజ నిర్వహించారు. మహిళలు ఎస్సై కి శాలువాతో సత్కరించారు. ఈ పూజ కార్యక్రమానికి యాదవ సంఘం ఉపాద్యక్షులు గంగుల నాగేశ్వరరావు,ఉప సర్పంచ్ యార్లగడ్డ రాగవ, ఎంపీటీసీ గుగులోత్,రమేష్, బీజేపీ జిల్లా ఉపాద్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు, ఎఎస్ఐ నాగరాజు, మహిళలు యాదవ సంఘం యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ క్లెయిమ్ అందజేత

**మధిర, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



ఇటివల మృతి చెందిన సభ్యురాలు కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ క్లైమ్‌ను సొసైటీ అద్యక్షుడు కటికల సీతారమరెడ్డి శుక్రవారం అందజేశారు. సిద్దినేని గూడెం సొసైటీ పరిధిలో అలవాల అనురాద ఇటీవల మరణించింది. సొసైటీ గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద రూ. 50వేలు చెక్కును భర్త సాంబిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి,ఏజీమ్ మధుసూదన్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ రవి, సూపర్‌వైజర్ శివరామకృష్ణ,సొసైటీ సీతవో కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నేడు క్యాంపుకార్యాలయానికి రానున్న జలగం

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 19 - ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు శనివారం నాడు క్యాంపు కార్యాలయానికి రానున్నారు. శనివారం మధ్యాహ్నం ఆయన తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని టీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## త్రివేణికిడ్స్‌లో కృష్ణాష్టమి వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 19 - ప్రభాతవార్త:



మండలంలోని త్రివేణి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలను రంగవల్లులతో, మామిడి తోరణాలతో అలంకరించారు. పాఠశాల సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ పాల్గొని కృష్ణుడి పటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం ఉట్టికొట్టే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జగదీష్, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్ సింగ్, కిడ్స్ ఇంచార్జి సౌజన్య పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ డే

ములకలపల్లి, ఆగస్టు 19 - ప్రభాతవార్త:


కేక్ కట్ చేస్తున్న ఫోటోగ్రాఫర్లు

మండల కేంద్రంలో ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలను నిర్వహించారు. మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఫోటోగ్రఫీలో కొత్త మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సతీష్, సత్తిబాబు, రాము, శ్రీను, రవి, చిట్టిబాబు, అర్జున్, నరసింహా, జయబాబు, రవిలు పాల్గొన్నారు.

## దుకాణాన్ని దగ్ధం చేసిన వారిని శిక్షించాలి

పాల్వంచ రూరల్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి దుకాణ సముదాయాన్ని దగ్ధం చేసిన వ్యక్తులను గుర్తించి శిక్షించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌లు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం - పెద్దమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో దుకాణ సముదాయాన్ని నిర్వహిస్తున్న శ్రీరాంమూర్తి దుకాణాన్ని ఇటీవల దుండగులు దగ్ధం చేశారు. శుక్రవారం కొత్వాల, రాజుగౌడ్‌లతో పాటు పలువురు టీఆర్ఎస్ నాయకులు దుకాణాన్ని పరిశీలించారు. రూరల్ ఎస్సై శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మల్లెల మనోహర్, కాటారపు లక్ష్మీనారాయణ, బాదర్ల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొత్వాల శ్రీనివాసరావు

# జనరల్ మెడికల్ కన్సల్టెంట్ వైద్యుల పోస్టులకు ఇంటర్వ్యూలు

కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

సింగరేణిలో జనరల్ మెడికల్ కన్సల్టెంట్ నియామకానికి శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 111 మంది హాజరయ్యారు. డైరెక్టర్ (పా) బలరాం ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సింగరేణిలోని ప్రధాన ఆస్పత్రి సహా అన్ని ఏరియా ఆస్పత్రుల్లో ఒక సంవత్సరం కాల వ్యవధితో కాంట్రాక్టు పద్ధతిలో జనరల్ మెడికల్ కన్సల్టెంట్ వైద్యుల నియామకం కోసం ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. మొత్తం 30 పోస్టులకు గాను జరిగిన మౌఖిక పరీక్షకు 220 మంది ధరఖాస్తు చేసుకోగా వారిలో 111 మంది వైద్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిక్రూట్‌మెంట్ సెల్ డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, సీనియర్ పీవోలు సంతోష్కుమార్, గట్టు స్వామి, పాషా, సిబ్బంది పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న డైరెక్టర్ పా బలరాం

## నారాయణకాలేజ్‌లో జరిగిన ఘటనలో యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:




హైదరాబాద్ నారాయణ కాలేజీలోజరిగిన ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖా మంత్రి రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ సెంటర్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఫీజు కట్టలేదని టీసీ ఇవ్వకుండా నారాయణ కాలేజీ యాజమాన్యం మానసికంగా ఒత్తిడి చేయడంతో విద్యార్థి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం చాలా బాధాకరమని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని వెంటనే అరికట్టాలని అన్నారు. వీణ, నాగుల రవికుమార్, వీరు నాయక్, తాటిపాముల హరికృష్ణ, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంపునకు పోరాటానికి సిద్ధం కావాలి

సింగరేణి, ఆగస్టు 19 - ప్రభాతవార్త:



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కారిమ్రకుల వేతనాల పెంపుదలకై, హక్కుల సాధనకు జేఏసీ ఇచ్చే పిలుపులో భాగంగా దశలవారీ పోరాటానికి సిద్ధం కావాలని, సెప్టెంబర్ 9వ తేదీన జరగనున్న నిరవధిక సమ్మెలో అందరూ భాగస్వాములు కావాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. రుద్రంపూర్ సివిల్ బిల్డింగ్ డిపార్ట్‌మెంట్ కొత్తగూడెం ఏరియా కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. గుత్తుల సత్యనారాయణ, యర్రగాని కృష్ణయ్య, కాలం నాగ భూషనం, ఇనుపనూరి నాగేశ్వరరావు, కందగట్ల సురేందర్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్రోస్కోప్ సెట్ అందజేత

పాల్వంచ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:




మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పుల్లారావు, హేమలత అభ్యర్థన మేరకు విద్యార్థులకు అవసరమైన మైక్రోస్కోప్ సెట్‌ను, దానికి కావాల్సిన కెమికల్స్‌ను వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ ఆధ్వర్యంలో అందించారు. తమ అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి అందించినందుకు వర్తక సంఘం, వాసవీ క్లబ్ బాధ్యులకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తకసంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, రాజ్యలక్ష్మి, జూలూరి మల్లేష్, మణి, దారం శ్రీనివాసరావు, ఉప్పల వెంకటేశ్వర్లు, బచ్చు శ్రీనివాస్, పెండ్యాల రోజాలక్ష్మి, వంకధార ఇందిరా, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, వాసవీ క్లబ్ నుంచి బచ్చు మూర్తి, చావా సంతోష్‌లు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల్లో భాగంగా మున్సిపల్ సిబ్బందికి విందు

పాల్వంచ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:



స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా పాల్వంచ మున్సిపల్ సిబ్బందికి కాంట్రాక్టర్లు విందు భోజనాలు పెట్టారు. పాల్వంచలోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 500 మంది మున్సిపల్, పారిశుధ్య, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు భోజనాలు పెట్టారు. కమిషనర్ శ్రీకాంత్ పాల్గొని కేక్ కట్ చేసి ప్రారంభించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డీఈ మురళి, ఏఈ రాజేష్, మంతపురి రాజుగౌడ్, కాల్వ భాస్కర్‌రావు, నూకల రంగారావు, గల్లా శోభన్‌బాబు, పైడిపల్లి మనోహర్, గుర్రం నాగయ్య, సంద్ర వీరయ్య, కొండలరావు, చెలకలపల్లి సత్యనారాయణ, మిర్యాల వెంకటేశ్వర్లు, రామస్వామి, చందూనాయక్‌లు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:

రుద్రంపూర్‌లో జరిగిన డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్వంచలో ఉన్న భద్రాచలం టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. విద్యార్థులు నిఖిల 800 మీటర్ల పరుగుపందెంలో మొదటి స్థానం, పి.సంధ్య రెండవ స్థానం, బి.కావ్యశ్రీ లాంగ్‌జంప్‌లో 2వ స్థానం, తనుజ షార్ట్‌పుట్‌లో 2వ స్థానంలో నిలిచి ప్రతిభ కనపర్చారు. వీరిని ప్రిన్సిపాల్ స్వరూప, సీఈవో, టీచర్లు, జిల్లా కమిటీ అధ్యక్షుడు పురుషోత్తం, బర్ల వెంకటరావులు అభినందించారు.



# సత్యసాయి అనాథ, వృద్ధాశ్రమంలో స్వీట్లు పంపిణీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 - ప్రభాతవార్త: వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి అనాథ, వృద్ధాశ్రమంలో స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ అనుదీప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. చిన్నారులు ప్రతిభావంతులు, విద్యావంతులై దేశానికి సేవ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాజంలో చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిస్తేనే దేశమవుతుందని అన్నారు. ఆనాడు గురజాడ అప్పారావు రాసిన దేశమంటే మట్టికాదోయ్... దేశమంటే మనుషులోయ్ అనే గేయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, తహసీల్దార్ రామకృష్ణ, కౌన్సిలర్ లక్ష్మణ్, ఆశ్రమం కార్యదర్శి సుబ్బారావులు పాల్గొన్నారు.



చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్




## ఏరియా జీఎంకు సన్మానం

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 - ప్రభాతవార్త:



బదిలీపై వెళ్తున్న సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం నరసింహారావును మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి - కృష్ణ దంపతులు సన్మానించారు. మూడున్నర సంవత్సరాలు ఏరియా జీఎంగా సేవలు అందించారని, బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనను సన్మానించి మొక్కను అందించారు. సత్య నారాయణ, సూర్యనారాయణ, సూరిబాబు, పెంట్ రాజులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 నుంచి ఓడీఎఫ్ ప్లస్ పంచాయతీల పరిశీలన

### - జిల్లా కలెక్టర్ అనుదీప్

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 19 - ప్రభాతవార్త:



ఓడీఎఫ్ ప్లస్ పంచాయతీలుగా గుర్తించిన 78 పంచాయతీల్లో ఈ నెల 22వ తేదీ నుంచి పరిశీలన ప్రక్రియ చేపట్టనున్నట్లు కలెక్టర్ అనుదీప్ అన్నారు. శుక్రవారం మండలంలోని లోతువాగు రైతువేదికలో ఓడీఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలుగా ప్రకటించిన గ్రామాల్లో తనిఖీలు నిర్వహణపై నియమించిన వెరిఫికేషన్ టీములకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలుగా ప్రకటించిన 78 గ్రామ పంచాయతీల్లో మరుగుదొడ్ల వినియోగం, ఘన, ద్రవ వ్యర్థాలు నిర్వహణ, గ్రామ పరిశుభ్రతపై ప్రతీ ఇంటితో పాటు ప్రభుత్వ కార్యాలయాలను సైతం సందర్శించి వాస్తవ నివేదికలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. తప్పుడు నివేదికలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇచ్చిన నివేదికలు ఆధారంగా తిరిగి టీములను ఏర్పాటు చేసి విచారణ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఆదర్శ పంచాయతీలు ఇతర గ్రామ పంచాయతీలకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ఇంటింటి నుంచి వెలువడే నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించాలని, దీనివల్ల మురుగునీటి సమస్య తీరడంతో పాటు భూగర్భజలాలు సైతం పెరగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, ఏపీవో సుబ్రహ్మణ్యం, ఆర్డీవో స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం

సింగరేణి, ఆగష్టు 19 - ప్రభాతవార్త:



ఏరియా జీఎంను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎంగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న జీఎం నరసింహారావును టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో జీఎంను సన్మానించి పుష్పగుచ్ఛాలు అందించారు. వీకే7 మైన్ ఉద్యోగులు ఇక్కడే పనిచేసేలా సర్దుబాటు చేయడంలో జీఎం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గౌస్, సత్తార్‌పాషా, నటరాజ్, శనిగరపు కుమార్, సుద్దాల నరసింగం, శేఖర్, బాలేరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ డే : పాల్గొన్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 - ప్రభాతవార్త:



ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్

ప్రపంచ ఫోటోగ్రఫీడే సందర్భాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం మండల అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో సత్యసాయి ట్రస్టులో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బియ్యం పంపిణీ చేశారు. జిల్లాలో ఉన్న ఫోటోగ్రాఫర్లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఫోటో కెమెరా తీసుకొని కలెక్టర్ స్వయంగా ఫోటోలు తీశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఫోటోగ్రాఫర్ల సంఘం ప్రతినిధులు మైలవరం రామకృష్ణ, ముత్యాల రాజేష్, పాపారావు, ఆనంద్, సుశీల్, సందీప్, రామకృష్ణ, శాంతం రాజు, మురళీ, ఆనంద్, శ్రీను, రమేష్, రవివర్మలు పాల్గొన్నారు.

## డీఏవీ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

పాల్వంచ, ఆగష్టు 19 - ప్రభాతవార్త:



కేటీపీఎస్ డీఏవీ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుమారు వందమంది విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో చక్కగా అలంకరించుకొనివచ్చి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉట్టిని కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా ఉట్టిని కొడుతూ ఆనందపరవసులయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 19 - ప్రభాతవార్త: స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మండలంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీలో ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాటశాలలో విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. శ్రీనగర్ సర్పంచ్ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, ఎన్ఆర్ఐ దంపతులు ప్రమీల నాగరాజు, టీబీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్‌లు హాజరై బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతిరాణి, టీచర్లు ఇన్నయ్య, సరస్వతి, సుజాత, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, కల్యాణి, సునంద, సుశాంత్, స్వప్న, భవాని, ప్రవంతి పాల్గొన్నారు.



## జనరల్ మెడికల్ కన్సల్టెంట్ వైద్యుల పోస్టులకు ఇంటర్వ్యూలు

కొత్తగూడెం, ఆగష్టు 19 - ప్రభాతవార్త: సింగరేణిలో జనరల్ మెడికల్ కన్సల్టెంట్ నియామకానికి శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 118 మంది హాజరయ్యారు. డైరెక్టర్ (పా) బలరాం ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సింగరేణిలోని ప్రధాన ఆస్పత్రి సహా అన్ని ఏరియా ఆస్పత్రుల్లో ఒక సంవత్సరం కాల వ్యవధితో కాంట్రాక్టు పద్ధతిలో జనరల్ మెడికల్ కన్సల్టెంట్ వైద్యుల నియామకం కోసం ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. మొత్తం 30 పోస్టులకు గాను జరిగిన మౌఖిక పరీక్షకు 220 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 118 మంది వైద్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిక్రూట్‌మెంట్ సెల్ డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, సీనియర్ పీవోలు సంతోష్‌కుమార్, గట్టు స్వామి, పాషా, సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న డైరెక్టర్ పా బలరాం

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చండ్రుగొండ, ఆగష్టు 19 - ప్రభాతవార్త: చండ్రుగొండ మండలంలో ఉన్న గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో దేవాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లోనే పలువురు తమ చిన్నారులను కృష్ణుడి వేషధారణలతో అలంకరించి తల్లిదండ్రులు మురిసిపోయారు. సంబురాలు జరుపుకున్నారు.



# ఉపాధ్యాయుడా లేక.. నాయకుడా...

**- మద్యం మత్తులో కొందరు**

**సెల్‌ఫోన్లతో మరికొందరు...**

**మునిగి తేలుతున్న ఉపాధ్యాయులు**

**- చర్యలు తీసుకోవాల్సిన అధికారి**

**సైతం సై అంటున్న వైనం...**



*చంద్రుగొండ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:*

వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడున్నా అందాల్సినవి అన్ని అందుతాయి అన్నట్లు ఎన్ని తప్పులు చేసినా చర్యలు తీసుకోవాల్సిన అధికారి సైతం తమతో సై అంటంతో మనకేంటి భయం అంటూ అన్ని ఆయనే చూసుకుంటాడులే అంటూ మండలంలో ఐటీడీఏ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా...

చంద్రుగొండ మండలం వెంకట్యాతండా పంచాయతీ సామ్యాతండాలో ఐటీడీఏ గిరిజన పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు స్కూల్‌కి తాళం వేసి ఓ రాజకీయ నాయకుడు ఇంట్లోవిందు భోజనానికి వెళ్లి వార్తల్లోకి ఎక్కిన ఉపాధ్యాయుడు పాఠకులకు విధితమే...మండలంలోని గిరిజన పాఠశాలలను పూర్తి అధ్యయనం చేస్తే వార్త ప్రతినిధికి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి... శుక్రవారం మండలంలో ఉన్న ఆరు గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరును పరిశీలిస్తే... మద్యం తాగి పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు దర్శనమి చ్చారు. మరికొంత మంది ఉపాధ్యాయులు సెల్‌ఫోన్‌తో తమ వ్యాపార లావాదేవులు కొనసాగించుకుంటూ దర్శనం ఇచ్చారు. మండలంలో అన్ని గిరిజన పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ విధంగా ఉన్నారు. బాలికుంట గ్రామంలో గిరిజన పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు గాను ఒకరు హాజరు. ఆరుగురు విద్యార్థులు హాజరయ్యారు. కరిశెలబోడు గిరిజన పాఠశాలలో 31 మంది విద్యార్థులకు గాను 22 మంది ఇద్దరు ఉపాధ్యాయులు హాజరయ్యారు. సామ్యాతండాలో ఒక ఉపాధ్యాయుడు, ఇద్దరు విద్యార్థులు హాజరయ్యారు. అన్నారుపాడు తండాలో 29 మందికి 20 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు హాజరయ్యారు. జర్పులతండాలో ఆరుగురు విద్యార్థులకు ఆరుగురు హాజరయ్యారు. ఒక ఉపాధ్యాయుడు హాజరయ్యారు. ఇప్పనపల్లిలో 21 మంది విద్యార్థులకు గాను 14 మంది హాజరైనట్లు, ఇద్దరు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఐటీడీఏ గిరిజనర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఒక్కో ఉపాధ్యాయులకు రూ.లక్షకు పైనే జీతం తీసుకుంటున్నట్లు ఆ ఉపాధ్యాయులే తెలపడం విశేషం. గిరిజన పాఠశాలలు ఏర్పాటు చేసి లక్షల రూపాయాలు జీతాలు వెచ్చించి విద్యాబోధలు గిరిజన పిల్లలకు అందించాలని చేపడుతుంటే అందులో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు విధులకు టైంకు రాకుండా వారి ఇష్టం వచ్చినట్లుగా వస్తూ పోతుంటారు. మరికొందరైతే ఉన్నత అధికారుల వద్ద పలుకుబడి ఉన్న ఉపాధ్యాయుడు అయితే ఏకంగా రాజకీయ అవతారమెత్తి పార్టీ వివిధ కార్యక్రమాల్లో తిరుగుతున్నట్లు మండలంలో ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మరో ఉపాధ్యాయుడు అయితే అతనితో పాటు మరొకవ్యక్తిని పాఠశాలలో తీసుకొచ్చి ఆయనతో పాఠాలు చెప్పించడం జరుగుతుంది. ఇన్ని జరుగుతున్నా అరికట్టాల్సిన అధికారులు సైతం వారితో సై అంటూ వారిని వెనకేసుకురావడంతో ఆ ఉపాధ్యాయుడు కాస్త రాజకీయం చేస్తున్నారంటూ ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదే మండలంలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న మండల స్థాయి అధికారి అలాంటి వారినందర్ని కాపాడుకుంటున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అందువల్లనే మొన్న సామ్యాతండా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉపాధ్యాయుని కావాల్సిన చంద్రుగొండ జెడ్పీ హైస్కూల్‌లో వజ్రోత్సవాల్లో భాగంగా జరుగుతున్న ఆటల పోటీల్లో డ్యూటీ వేసినట్లు చూపి అక్కడ ఓ ఫోటోకి ఫోజులిచ్చిన ఉపాధ్యా యుడికి గంట పర్మీషన్ ఇచ్చి ఖమ్మం ఓ రాజకీయ నాయకుడు ఇంట్లో విందు భోజనానికి పంపించినట్లు గుసగుసలు వినపడుతున్నాయి. అందుకే ఆ ఉపాధ్యాయుడు తనకు ఏమీ కాదు.. ఎవరేమీ చేయలేరు అన్ని ఆయనే చూసుకుంటారు.. ఎన్ని వార్తలు వచ్చినా ఏమీ కాదు అంటూ ధీమా చేస్తున్నట్లు తోటి ఉపాధ్యాయులు పలువురు ఆరోపిస్తున్నారు. ఆ ఉపాధ్యాయుడు ధీమా చూస్తుంటే ఉదాహరణకు... ఓ న్యూస్ ఛానెల్‌లో వచ్చిన న్యూస్‌లో ఆ ఉపాధ్యాయుడు కూర్చున్న తీరును చూస్తే అందరకు కళ్లకు కట్టినట్లుగా మండలస్థాయి అధికారి అండదండలు మిండుగా ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఇది ఇలా ఉండగా జిల్లా విద్యాశాఖ అధికారి ఈ ఏడాది పాఠశాలలో ప్రారంభమైన కొత్తలో చంద్రుగొండ మండలంలో పర్యటించిన సమయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు అంటూ వసతులు సెల్‌ఫోన్లతో బడికి సమయంలో కనిపిస్తే వెంటనే సస్పెండ్ చేస్తామని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పుడు అలాంటి పంతులుపై చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సి ఉంది. సామ్యాతండా పాఠశాల సంగతంతా ఐటీడీఏ డీడీ దగ్గర ఉంది. వారు ఐటీడీఏ పీవోకు ఏమీ నివేదిక ఇస్తారో సారు... ఎలాంటి చర్యలు తీసుకుంటారో మండల ప్రజలు వేచి చూడాలి మరి..

**- మద్యం తాగి బడికి వస్తున్నారు : సావిత్రి, గ్రామస్తురాలు...**



రోజు బడికి సరిగా రారు.. వచ్చినా సరిగా ఉండరు.. ఉన్న పిల్లలకు సరిగా పాఠాలు బోధించారు. ఎందుకంటే పాటలు చెప్పే పంతులు మద్యం తాగి బడికి వస్తున్నారు. మద్యం మత్తులో ఉన్న ఉపాధ్యాయని చూసి పిల్లల భయపడుతున్నారు. అందుకే బడికి పిల్లలు పంపించారు. ఎప్పుడు చూసినా ఆ పాఠశాలలో పట్టుమని పదిమంది పిల్లలు ఉండరు. ఉన్న వాళ్లకు కూడా ఆ పంతులు పాఠాలు చెప్పకుండా ఆయనతో పాటు వస్తున్న మరో ఆయన స్నేహితుడు బడిలోనే పిల్లలతో ఉంటారు. ఆయన చదువు చెప్తాడో లేదో తెలియదు. అసలు ఆయన ఎందుకు వస్తున్నాడో ఎవరికీ అర్థం కావడం లేదు. ఇలాంటి ఉపాధ్యాయులు ఉండబట్టే గ్రామంలో పిల్లల్ని బడికి పంపించడం లేదు. ఈ విషయం మా గ్రామంలో అందరికీ తెలిసిన విషయమే అని ఆమె తెలిపారు.

**- టీచర్, ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి: రవిచందర్ చౌహాన్**



సామ్యాతండాలో పాఠశాలకు తాళం వేసి రాజకీయ నాయకుడు ఇంట్లో విందు భోజనానికి వెళ్లిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఆయనకు సహకరిస్తున్న మండల విద్యాశాఖ అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలను భారతీయ గోరు బంజారా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవిచందర్ చౌహాన్ కోరారు. గిరిజన విద్యార్థులకు విద్యను అందించాలని ఐటీడీఏ ద్వారా లక్షల రూపాయలు జీతాలు ఇచ్చి చదువు నేర్పిస్తుంటే కొందరు ఉపాధ్యాయులు స్కూల్‌కి సరిగా వెళ్లకుండా పాఠశాలలు తాళాలువేసి పంచాయతీలు పేరుతో స్టేషన్ చుట్టూ తిరగడం రాజకీయాలు చేస్తూ రాజకీయ నాయకులు ఇండ్లలో జరిగే శుభకార్యాలకు వెళ్లడం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ఉపాధ్యాయులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మణుగూరులో వైభవంగా
## శ్రీకృష్ణ 'జన్మాష్టమి' వేడుకలు

*మణుగూరు రూరల్,ఆగస్టు 19 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కృష్టాష్టమి సందర్భంగా మహిళలు చిన్ని కృష్ణుడి పాదాలను ఇళ్ళ ముందు వేసి కృష్ణయ్యను ఇళ్ళలోకి ఆహ్వానిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ప్రతి ఇంట్లో తల్లులందరూ తమ బిడ్డలను శ్రీకృష్ణుడి ప్రతిరూపాలుగా భావించి వేడుకలు జరుపుకుంటారు. ఏ ఇంట్లో చూసిన చిన్నారి గోపికలు, మురళీధరులుగా కనిపిస్తున్న చిన్నారి కృష్ణులు కనువిందు చేస్తున్నారు.



మణుగూరుకు చెందిన ప్రముఖ వ్యాపారస్తులు గడ్డ.వెంకటరెడ్డి మనవడు గడ్డం.ఆర్యన్ రెడ్డి(అమెరికా) బుడి బుడి అడుగులతో బుడతడు శ్రీకృష్ణుడి వేషదారణలో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాడు. మండలంలోని వివిధ పాఠశాలలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికమ్మ వేషధారణలో సందడి చేశారు. మణుగూరు సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## కలెక్టరేట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:*



ప్రజలకు సుపరిపాలన అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సమీకృత జిల్లా కార్యాలయం నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శుక్రవారం సమీకథత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాంగణంలో నాటిన మొక్కలు, లాన్‌ను పరిశీలించి ఖాళీ స్థలంలో రంగురంగుల పూలమొక్కలు నాటాలని అన్నారు. 26 ఎకరాల్లో జాతీయ రహదారికి పక్కన సువిశాలమైన ప్రాంతంలో ఈ కార్యాలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఇందులో44 శాఖలకు కార్యాలయాలు కేటాయించామన్నారు. కలెక్టరేట్‌లో అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంతంలో ఉండటం వల్ల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉన్నారని అన్నారు., గతంలో వేరువేరు ప్రాంతాల్లో కార్యాలయాలు ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగేదని, ఈ సమీకథ కలెక్టరేట్ వల్ల ప్రజలకు అన్ని శాఖలు అందుబాటులోకి ఉంటాయని చెప్పారు. ఆయన వెంట ఉద్యాన అధికారి మరియన్న, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆర్‌అండ్‌బీ డీఈ నాగేశ్వరరావు, కలెక్టరేట్ నిర్మాణ పనులు పర్యవేక్షణ ఇంజనీర్ నరసింహారావు, అటవీ, విద్యుత్‌శాఖఅధికారులు పాల్గొన్నారు.



## కిమ్స్‌లో అత్యాధునిక పద్ధతిలో మోకాలి మార్పిడి

*ఖమ్మంవైద్యవిభాగం ఆగస్టు 19 ప్రభాతవార్త*

కంప్యూటర్ నావిగేషన్ పద్ధతిలో అత్యాధునిక పరికరాలతో తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా టీకేఆర్ శస్త్ర చికిత్సను ఖమ్మం కిమ్స్ హాస్పటల్లో నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామానికి చెందిన విజయలక్ష్మి (55) అనే మహిళకు మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైనట్లు హాస్పిటల్ మేనేజ్‌మెంట్ పేర్కొంది. అనంతరం కిమ్స్ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులు మేదరమెట్ల అనిల్‌కుమార్ మాట్లాడుతూ మెట్రోపాలిటన్ నగరాలైన ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ తర్వాత ఖమ్మంలో ఈ చికిత్స జరగడం రాష్ట్రంలోనే తొలిసారి అని పేర్కొన్నారు. ఈ మేరకు శస్త్ర చికిత్సా వివరాలను వైద్యులతో పాటు యాజమాన్యం పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, బాబురెడ్డి, డాక్టర్ కార్డియాల జిస్ట కృష్ణ కిషోర్, డాక్టర్ న్యూరాలజిస్ట్ జి.సురేష్, డాక్టర్ నెఫ్రాలజిస్ట్ వినోద్‌బాబు, డాక్టర్ జనరల్ మెడిసిన్ రంజిత్, డాక్టర్ జనరల్ సర్జన్ రజిత, డాక్టర్ పల్మనాలజిస్ట్ యమున, డాక్టర్ రవి, నరేష్‌లు తెలిపారు. తమ వద్ద అన్ని విభాగాలకు చెందిన చికిత్సలు నిర్వహించబ డతాయని, సీనియర్ వైద్యులు అందుబాటులో ఉన్నారని పొంగులేటి ప్రసాదరెడ్డి, చావా శివరామకృష్ణలు పేర్కొన్నారు.






## త్రివేణి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 19 ప్రభాతవార్త





త్రివేని పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలను డైరెక్టర్ డాక్టర్ వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పూజాది కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కృష్ణ తత్వాన్ని వివరించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో రావటంతో పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. విద్యార్థులు ఉట్టి కొట్టిన విధానం చూపరులను కనువిందు చేసింది. పాఠశాల ఆవరణ అంతా చక్కని పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు కోలాటాలతో, పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల అధిపతి వై.వెంకటేశ్వరరావు, సి.ఆర్.ఒ. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, కిడ్స్ ఇన్‌ఛార్జి శ్రీదేవి, అకడమిక్ ఇంఛార్జి యం.డి.ముస్తఫా, ఐఐటి ఇన్‌ఛార్జి అశోక్, క్యాంపస్ ఇన్‌ఛార్జి ఛార్లెస్, ట్రాన్స్‌పోర్టు ఇన్‌ఛార్జి సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

### మాతృ సమ్మేళనం కార్యక్రమాలు

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 19 ప్రభాతవార్త

స్థానిక గుట్టల బజార్ ఖమ్మంలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీవ్రతం జరిపించారు. ఈ సందర్భంగా వచ్చిన మాతలకు పాఠశాల వారు మాతృ సమ్మేళనం నిర్వహించారు. వక్తగా ప్రముఖ సైకాలజిస్ట్ లైఫ్ స్కిల్స్ సేఫ్టీ స్కిల్స్ ట్రైనర్ నళినీ టీచర్, తల్లుల ప్రభావం కుటుంబంలో, సమాజంలో ఎంతో ఉంటుంది అని వారు ఎలా ఉండాలో ఎందుకు ఉండాలో ఎలా ఉండకూడదో చక్కగా వివరించారు. ఇటువంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తల్లులందరూ ఒక గొప్ప సమాజాన్ని నిర్మించటానికి సహకరించాలని కోరారు. పాఠశాల అంటే ఒక్క విద్యార్థులకు పాఠ్యపుస్తకాల సారాంశమే కాకుండా వారి కుటుంబాలకు కూడా తద్వారా సమాజానికి అన్ని రకాల ఉపయోగకర విద్యాబోధన చేయాలి అని అందుకు శ్రీరామకృష్ణ విద్యాలయం అన్నింటా ముందు ఉంటుందని పాఠశాల ప్రధానాచార్యులు సంతోషగౌతమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమొత్తంలో మాతలు, పిల్లలు కృష్ణుడి, గోపికల వేషధారణలో సందడి చేశారు. పాఠశాల బోధన, బోధనేతర బృందం పాల్గొన్నారు.



# జీవితంలో తప్పుచేయని మనిషి ఉండడు

### మనుషులుగా తీర్చిదిద్దడానికే జైళ్లు

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 19

జీవితంలో తప్పు చేయని మనిషి ఉండడు. చేసిన తప్పును తెలుసుకొని పశ్చాత్తాపపడి, సన్మార్గంలో నడిచేలా మారాలని జిల్లా కలెక్టర్





వి.పి.గౌతమ్ అన్నారు. భారత స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్ర కారాగారాన్ని సందర్శించి, ఖైదీలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర వజ్రోత్సవాలు రెండు వారాలపాటు నిర్వహించుకుంటున్నట్లు, ఇందులో భాగంగా అన్నివర్గాలను కలుపుకొని అందరితో వేడుకలు జరపాలని ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని ఆయన అన్నారు. శుక్రవారం అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, దీర్ఘకాలిక వ్యాధులతో ఆసుపత్రుల్లో ఉన్నవారికి, ఖైదీలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. తప్పు చేసినవారు జీవితాంతం తప్పు చేయాలి అన్నది కాదని, కరుడుగట్టిన నేరస్తులకు మానవత్వం ఉంటుందని, వారిని మనుషులుగా తీర్చిదిద్దటానికి జైళ్లశాఖ ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు. మన కోసం మన కుటుంబం ఉందని, మనలో మనం పునరాలోచన చేసి బాగుపడాలని అన్నారు. ఎందరో మహానుభావులు జైలు జీవితం గడిపారని, జైలు సమయంలో పుస్తకాలు చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. జైలు నుండి బయటకు వచ్చిన వారు తిరిగి సాధారణ జీవితం గడపడానికి ఎస్సీలకు దళితబంధు, ఇతర రుణాలు, ఎస్టీలకు ట్రైకార్ ద్వారా రుణాలు, మిగతావారికి వివిధ శాఖల నుండి రుణ సదుపాయం కల్పించి వారి కాళ్లపై వారు నిలబడే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ కారాగార సందర్శన సందర్భంగా ఖైదీలకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. అంతకుముందు



జిల్లా కారాగార పర్యవేక్షకులు ఎ.శ్రీధర్, జైలర్లు సక్రూనాయక్, జి.లక్ష్మీనారాయణ, డిప్యూటీ జైలర్లు సుభాష్, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 19 ప్రభాతవార్త

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని వికాస్‌కిండర్ గార్డెన్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ వాతావరణంలో పాఠశాలను వివిధ రాకల పూలతో అలంకరించి ఆహ్లాదకర వాతావరణంలో శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలతో చిన్నారులు ఆద్యంతం అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల మైదానంలో ఉట్టి ఏర్పాటుచేసి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని జరిపారు. చిన్నారులచే ఇటువంటి కార్యక్రమాలను చేయించటం వలన తరగతి గదిలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా ఉంటారనే ఆలోచనతో వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్, కరస్పాండెంట్ వై. లావణ్య తెలిపారు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయల పట్ల ఆసక్తిని, భక్తిభావాన్ని వారిలో దాగిఉన్న సృజనాత్మకతను పెంపొందించేలా ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రెజోనెన్స్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఖమ్మంవిద్యాలయం ఆగస్టు 19 ప్రభాతవార్త

ఖమ్మం పట్టణం వీడివోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్‌ఫో స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపారు. డైరెక్టర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. అందుకే ఆయనను అందరూ ఇష్టదైవంగా కొలుస్తారన్నారు. మహాభారత యుద్ధాన్ని ముందుకు నడిపించిన మార్గదర్శి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశానిర్దేశం చేశారన్నారు. విద్యార్థుల సమక్షంలో ఇలా ప్రతి పండుగ వేడుకను జరుపుకోవటం వలన మన భారతీయ సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని, భావితరాలకు మన యొక్క సంస్కృతిని తెలియజేయబడుతుందని, చిన్న పిల్లలతో కృష్ణుడు, గోపికల వస్త్రధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించామని, కోలాటం



ఆడుతూ పాటలు పాడుతూ నృత్యం చేస్తూ విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ కృష్ణుడు యొక్క పుట్టిన రోజు సందర్భంగా ఈ వేడుకను జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు చిన్నతనంలో చేసిన అల్లరిపనులను చిన్నారులకు తెలియజేశారు. డైరెక్టర్ శ్రీధర్‌రావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు యొక్క జన్మదిన ప్రాముఖ్యతను గురించి చిన్నారులకు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావులు విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.




## సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

### మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు19 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో ఆత్యాధునిక హంగులతో శుభకార్యాలు జరుపుకునేందుకు రూ. 19.70లక్షలతో ఆధునీకరించిన ఏసీ కమ్యూనిటీహాల్‌ను ఏరియా జీఎం జక్కం రమేష్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. మణుగూరు ఏరియాకు సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమష్ట కృషితో సాధించాలన్నారు. ఏరియా ఏస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్, ఏజీఎంలు ఫిజిరాల్డ్, డి. వెంకటేశ్వర్లు, డీజీఎంలు ఎస్. రమేష్, నర్సిరెడ్డి, డాక్టర్ శేషగిరిరావు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబీరుద్దీన్, డివై ఎస్ఈ ప్రసాద్, ఈఈ ప్రవీణ్, పర్సనల ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, కోటా శ్రీనివాసరావు, డి. వీరభద్రయ్య, కాపా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు19 :*



మండలంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా శుక్రవారం అమ్మనాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు వృద్ధులకు పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ కె. నాగరాజు, సీఐ ముత్యం రమేష్, మున్సిపల్ కమీషనర్ మాధవి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మీ, సూపర్‌వైజర్ జి. పద్మ, మణుగూరు పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు, సెక్రటరీ బొలిశెట్టి నవీన్, గుర్రం సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

*కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంతో పాటు పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ మాసం శుక్రవారం ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఉదయం సుప్రభాతం, నిత్య కట్ల కైంకర్యం, గణపతి అభిషేకం, శాంతి హోమం, గోపూజ, గరుడ పూజ, శ్రీ కృష్ణస్వామికి విశేష అభిషేకం, విశేష అలంకరణ, తీర్థ ప్రసాద వినియోగం, స్వామి వారికి మహా మంగళహారతి, స్వామివారికి కళ్యాణోత్సవం, ఏకాంత సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించగా కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం రమేష్‌కు ఆత్మీయ సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు19 :*



సింగరేణి సవస్థ మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్‌ను శుక్రవారం ఏరియాలోని పీకేఓసీ, మణుగూరు ఓసీ, కేపీయూజీ, పీకేఓసీ-4గనులతో పాటు ఏరియా వర్క్‌షాప్, ఎస్ఎంఎస్ ప్లాంట్‌ల అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. కొత్తగూడెం ఏరియాకు జీఎం జక్కం రమేష్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయా గనుల అధికారులు, ఉద్యోగులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గనుల అధికారులు, ఉద్యోగులు, అన్ని యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లతో ఎన్నో రకాల మేలు

### మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు19 :*



పచ్చని చెట్లతో ఎన్నో రకాల మేలు జరుగుతుందని మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్ క్లబ్ నందు ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్, ఏజీఎంలు ఫిజిరాల్డ్, డి. వెంకటేశ్వర్లు, డీజీఎంలు ఎస్. రమేష్, నర్సిరెడ్డి, డాక్టర్ శేషగిరిరావు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబీరుద్దీన్, డివై ఎస్ఈ ప్రసాద్, ఈఈ ప్రవీణ్, పర్సనల ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, కోటా శ్రీనివాసరావు, డి. వీరభద్రయ్య, కాపా శివాజీ, బీఎంఎస్ నాయకులు రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు...

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు19 :*



మండలంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఫోటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో పూలమార్కెట్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షులు వి. కృష్ణమోహన్, కార్యదర్శి పూనులూరి శ్రీనివాస్, కోశాధికారి రఫీ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముకుందా...ముకుందా...

### -ఆనందంతో ఉట్టికొట్టిన కేరింతలు కొట్టిన చిన్నారులు

### -శ్రీకృష్ణుని, రాధా వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు19 :*



మండలంలోని ప్రజలు కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మణుగూరు మండలంలోని శ్రీకృష్ణ ఆలయంలో, సంతాన వేణుగోపాల స్వామి ఆలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. చిన్నారులు ఉట్టి కొట్టి సందడి చేసి ఆనందంతో కేరింతలు కొట్టారు. నృత్యాలు, కోలాటాలతో సందడి చేశారు. యువత ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సామాజిక వేత్త నవీన్ బాబు జన్మదిన వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*

సామాజికవేత్త నవీన్ బాబు ఆర్మీ అధినేత నవీన్ బాబు పుట్టిన రోజు సందర్భంగా మండలంలో మాజీ జెడ్పీటీసీ బట్ట విజయ్ గాంధీ, మండల యువ నాయకులు నాగిరెడ్డి, హరీష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు క్రాస్ రోడ్ నుండి భారీ కాన్వాయ్‌తో నవీన్ బాబు, ఆర్మీ సభ్యులు సారపాక ప్రధాన కోడలు వరకు ర్యాలీగా వచ్చి ప్రధాన కూడలిలో భారీ కేక్ కట్ చేసి అభిమానులు ఆర్మీ సభ్యులకు స్వీట్లు మిఠాయిలు తినిపించారు. అనంతరం ర్యాలీగా భద్రాచలం వెళ్లి భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు భారీ కేక్ కట్ చేసి ర్యాలీగా సారపాక నుండి రెడ్డిపాలెం మీదుగా గొమ్మూరు కాలనీ చేరుకొని ప్రధాన కూడలి నందు భారీ కేక్ కట్ చేశారు. నవీన్ బాబుకు అడుగడుగున ఆయన అభిమానులు పూలవర్షం కురిపించారు. అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం బూర్గంపాడు చేరుకొని బూర్గంపాడు పెట్రోల్ బంకు వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలోని ముంపు గ్రామాల నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. వారికి సంఘీభావాన్ని ప్రకటించి ర్యాలీగా మొరంపల్లి బంజర చేరుకొని గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బత్తుల వెంకటేశ్వర రెడ్డి నీ పరామర్శించి అనంతరం గ్రామ కోడలి నందు విజయకాంత్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ సభ్యులు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళిత టీచర్ మరణానికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలి

*చండ్రుగొండ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:*




గత కొద్ది రోజుల క్రితం రాజస్థాన్‌లో దళిత టీచర్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో 70 శాతం కాలిన టీచర్ మృతి చెందడంతో శుక్రవారం మండలంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన తెలిపారు. టీచర్ మరణానికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితమే ఓ దళిత విద్యార్థి ఉపాధ్యాయుడు చేతిలో మృతి చెందిన సంఘటన మరువక ముందే దళిత టీచర్ మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు.

# 'మార్గదర్శిని'లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడి వేషాధారణలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. కృష్ణాష్టమి వేడుకలలతో విద్యాలయాల్లో సందడి వాతావరణం నెలకొంది. గత రెండేళ్లుగా పాఠశాలల్లో ఎటువంటి వేడుకలను



నిర్వహించకపోవడంతో ఈ సంవత్సరం ప్రతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించుకున్నట్లు ప్రిన్సిపల్ యాదగిరి రాంబాబు పేర్కొన్నారు. పాఠశాలకు ఇన్ని రోజులు దూరంగా ఉన్న విద్యార్థుల్లో విద్యతో పాటు అన్ని కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ



వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఒభల్లోజు వెంకన్న, కంది గోపి, సతీశ్, కోటేశ్వర్‌రావు, నాగరాజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కాంట్రాక్టు కార్మికుల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ హరిసింగ్‌నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు గుత్తుల సత్యనారాయణ, ఎర్రగాని కృష్ణ, ఎండీ. రాసుద్దీన్, షేక్ యాకబ్‌షావలి మాట్లాడుతూ సింగరేణికి కాంట్రాక్టు కార్మికుల వల్లనే అధిక లాభాలు వస్తున్నప్పటికీ ఆలాభాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటున్నాయని అన్నారు.



లాభాలు వచ్చేందుకు శ్రమిస్తున్న కాంటాక్టు కార్మికులను మాత్రం విస్మరిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో కోల్‌బెల్లు ఎమ్మెల్యే, ఎంపీలు సీఎం, సీఎండీతో చర్చించి వారిపై ఒత్తిడి తెచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరింపచేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు,ఎంపీలు విలాసవంతమైన జీవితాలను గడుపుతుంటే కార్మికులు మాత్రం తినేందుకు తిండిలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 9న రాతపూర్వక ఒప్పందం జరిగిందని నేటికీ వాటిని అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలపై వెంటనే స్పందించాలని లేని పక్షంలో సెప్టెంబర్ 9 నుంచి నిరవధిక సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బందం నాగయ్య, మల్లికార్జున్, ఎల్.రవి, దేవరకొండ శంకర్, పాయం వెంకన్న, రామ్‌సింగ్, శంశుద్దీన్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాపై గౌరవాన్ని చాటుకున్న వీరన్న

కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:



జాతీయ జెండాపై గౌరవాన్ని అజ్మీర వీరన్న చాటుకున్నారు.అ .కారేపల్లి నుండి ఖమ్మం వెళ్లుతున్న క్రమంలో కామేపల్లి మండలం పండితాపురం దగ్గర రోడ్డు పక్కన జాతీయ జెండా కిందపడి ఉండడాన్ని గమనించిన కారేపల్లి మండల టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న ఆగి జెండా తీసి, జాతీయ జెండాపై తన అభిమానం, గౌరవాన్ని చూపించుకున్నారు.

## రాజీవ్ గాంధీ జయంతిని విజయవంతం చేయండి

కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:
దివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద శనివారం ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శుక్రవారం తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు విరివిగా పాల్గొని విజయవతం చేయాలని ఆయన కోరారు.

## ఫొటోగ్రఫీ పితామహుడికి ఘన నివాళి

కూసుమంచి ఆగస్టు 19 ప్రభాతవార్త
ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో మండల ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగరే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్ ఎం.డి.హాఫీజుద్దీన్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో మహనీయుడు డాగరె ఎన్నో ప్రయాసలకు ఓర్చి సాధించిన విజయం వల్లే నేటి సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు సాధ్యమైయ్యాయని అన్నారు. రీల్ కెమెరా ఫొటో నుండి డిజిటల్ ఫొటోగ్రఫీ వరకు ప్రగతి సాధించటం ఆయన చేసిన కృషే అని అందుకే ఆయన స్మరణకు గుర్తుగా ఆగస్టు 19ని ప్రపంచ వ్యాప్తంగా ఫొటోగ్రఫీ డే జరుపుకుంటుందని అన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:



మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీకి చెందిన దానపు లక్ష్మయ్య అనే వ్యక్తి శుక్రవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. కాగా ఆయన అంత్యక్రియలు చేయడానికి కొడుకులు లేక పోవడంతో లక్ష్మయ్య కూతురు అంత్యక్రియలు జరిపి తలకొరివి పెట్టింది.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ



అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధులకు, రోగులకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తహశీల్దార్ చల్లా ప్రసాద్, సిడిపిఓ రోజారాణిలు పాల్గొని దాదాపు 101 మందికి వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మి, పద్మావతి, సౌజన్య, సర్పంచ్ అట్టం రమ్య, వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## గ్రావీటి పాఠశాలలో శ్రీకృష్ణష్టమి వేడుకలు





టేకులపల్లి,ప్రభాతవార్త:
మండల కేంద్రమైన టేకులపల్లిలోని గ్రావీటి ప్రీమియర్ పాఠశాలలో శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మష్టమిని పురష్కరించుకోని విద్యార్థిని విద్యార్థులు చిన్నారులు శ్రీ కృష్ణ రాథ, గోపికల వేషాలు వేసి ఎంతో చక్కగా ఆడి పాడి జన్మాష్టమి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పూన్యనాయక్, ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, గంగా, స్వాతి, నాగబాబు, ఐస్వర్య, శుషిల, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం

టేకులపల్లి, ప్రభాతవార్త:
మండలంలోని శ్రీ కోదండ రామలయంతో పాటు పలు ఆలయాల్లో శ్రావణ మాస శుక్రవారం వరలక్ష్మీ వ్రత కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు శ్రీరంగం అజయ్‌సాయి చక్రిచే పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పంచాయతీ సర్పంచులు బోడ నిరోషామంగీలాల్, పూనెం ఉమాసురేందర్, బోడ సరిత, టేకులపల్లి మాజి సర్పంచ్ ఇస్లావత్ పార్వతి రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
వజ్రోత్సవాలలో బాగంగా ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం పురపాలకం ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సద్దించి 75 వసంతాలు పూర్తైన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో బాగంగా ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో బాగంగా ఈ రోజు రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు ఎంతగానో ప్రోత్సహిస్తూ భాగస్వామ్యులవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు, వైద్యశాల వైద్యులు, కౌన్సిలర్లు కటకం పద్మావతి, వాంకుడోత్ తార, సయ్యద్ ఆజామ్, ఏఈ శంకర్, తెరాస పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
నేడు ఇల్లెందు పట్టణంలో ఉదయం 9గంటల నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. శనివారం 33/11 కెవి సబ్ స్టేషన్, 33/11 సివిల్‌లైన్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు సివిల్ లైన్ సబ్‌స్టేషన్ పరిధిలోగల బుగ్గవాగు నుంచి మహబూబాబాద్ రోడ్, 21 ఫిట్ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇల్లెందు సబ్‌స్టేషన్ పరిధిలోగల కరెంట్ ఆఫీస్ నుంచి బుగ్గవాగు వరకు మరియు సుదిమళ్ల, బొజ్జాయిగూడెం, రొంపేడు, టేకులగూడెం ఏరియాలలో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు









***దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:***

మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు అంగరంగ వైభవంగా పురోహితుల ఆధ్వర్యంలో కల్యాణమహోత్సవాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో స్వామివారికి 108 ప్రసాదాలతో నైవేద్యం సమర్పించడం జరిగింది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఉట్టికొట్టే కార్యక్రమంను యువకుల కేరింతల మధ్య ఘనంగా నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

***అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త***

అశ్వారావుపేటలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీ కృష్ణుని జయంతి వేడుక సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవికనక్య పరమేశ్వరి దేవాలయం, విఘ్నేశ్వర ఆలయం, శిరిడిసాయిబాల ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో, వీధులలో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలల్లో చిన్నారులు గోపిక, కృష్ణుని వేషధారణలో అలరించారు. మండలంలోని ఆసుపాక గ్రామంలో శ్రీ కృష్ణుని దేవాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరుగగా స్వామివారి కల్యాణం ఘనంగా జరిపారు.

# ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

***అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:***

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను శుక్రవారం అశ్వారావుపేట ఫొటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించి అనంతరం కెమేరా సృష్టకర్త ఫొటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా కేక్ కట్‌చేసి సంబురాలు జరిపారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఫొటో తీయాలి అంటే ఎంతో ఓర్పుతో, సహనంతో కూడిన పని అని అన్నారు.



ఎటువంటి ఫంక్షన్‌లు, సమావేశాలు అయినా ప్రధాన పాత్ర పోషించేది ఫొటోలే అని ప్రతీ ఒక్క మధుర జ్ఞాపకాన్ని మన జీవితాంతం గుర్తుంచుకోవడానికి ఫొటోలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ క్రమంలో సభలో ఫొటోగ్రాఫర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా



గోపికార్యదర్శిగా రంజాన్, ట్రెజరర్‌గా ఇంతియాజ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్టం రమ్య, ఫొటోగ్రాఫర్‌లు కేశిబోయిన వీరాంజనేయులు, నాగేశ్వరావు, ఆదినారాయణ, షఫీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణపూజలు

**108 మంది సుమంగళి స్త్రీలచే లక్ష గాజుల పూజ**

***అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:***

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణ శుక్రవార ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ క్రమంలో అష్టలక్ష్మి సహిత శ్రీ బాలా త్రిపుర సుందరి, శ్రీ మహిషాసుర మర్థిని, శ్రీ వాసవి





కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు 108 మంది సుమంగళి స్త్రీలచే లక్ష గాజుల కుంకుమ పూజ నిర్వహించారు. పురోహితులు, దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# దమ్మపేటలో ఫ్రీడమ్ కప్ పోటీలు



***దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:***

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురష్కరించుకొని దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఫ్రీడమ్ కప్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావులు పాల్గొని క్రీడలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని ఆటల పోటీల యొక్క ఆవశ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించిన సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో మెరుగైన ప్రదర్శన కనబర్చిన వారిని డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, ఎపిఓ నాగేశ్వరావు, ప్రధానోపాధ్యాయులు రామారావు, మస్తాన్‌వలీ, పిడి ఆరోగ్యం, పిఇటిలు పవన్ కుమార్, నాగమణి, కృష్ణ, రమారావు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ ఫలితాల్లో మండల విద్యార్థిని ప్రతిభ

***దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:***



బిటెక్ 4వ సంవత్సర రెండవ సెమిస్టర్ ఫలితాల్లో మండల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబర్చింది. దమ్మపేట ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం కుమార్తె గిరిజ సత్తుపల్లి మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువు తుంది. కాగా సెమిస్టర్ ఫలితాల్లో సివిల్ ఇంజనీరింగ్‌లో 9.6జిపిఎ మార్కులు సాధించి కళాశాలలో ప్రధమ స్థానం లో నిలిచింది. మండల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబర్చడం పట్ల పట్టణానికి చెందిన దారా మల్లిఖార్జునరావు, అత్యం, శేఖర్, పోతినేని శ్రీరామ వెంకటరావు, కెవి, దారా యుగంధర్, వాసు, హరికృష్ణ, కృష్ణారావు, పుల్లారావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# 3రోజుల పాటు గెలలు తీసుకురావద్దు

***దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:***

దమ్మపేట, అశ్వారావుపేట మండలాల రైతులకు పామాయిల్ డివిజన్ కార్యాలయం నుండి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత వారం రోజుల నుండి ఫ్యాక్టరీల సామర్థ్యానికి మించి పామాయిల్ గెలలు ఎక్కువగా వస్తున్న తరుణంలో 21, 22, 23(ఆది, సోమ, మంగళ) వారాల్లో అశ్వారావుపేట, అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాలకు గెలలు తీసుకురావద్దని తెలిపారు. 24వ తేదీ బుదవారం నుండి రెండు కర్మాగారాలకు యదావిధిగా గెలలు తీసుకురావచ్చని పేర్కొన్నారు.




# రోగులకు పండ్లు పంపిణీ

***దమ్మపేట రూరల్ ,ఆగస్టు19 ప్రభాతవార్త :***



మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. దమ్మపేట ప్రాజెక్టు అధికారిణి జ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సంబరాలలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, యుక్తవయస్సు బాలికలకు రక్తహీనత శాతం పెరిగితే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. వాటిని అధుపులో ఉంచేందుకే ఎక్కువుగా ఐరన్, బి కాంప్లెక్స్ మందులతో పాటుగా విరివిగా పండ్లు తీసుకోవడం చాల మంచిదని సూచించారు. వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగానే ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు, రోగులకు పండ్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పట్వారిగూడెం క్లస్టర్ సూపర్‌వైజర్ హైమావతి , స్థానిక సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, మందలపల్లి సర్పంచ్ మడివి దుర్గ, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, మండల పశు వైద్యులు మన్యం రమేష్ బాబు, మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, పార్కలగండి సర్పంచ్ కొర్సా సాగర్, ఆళ్ళ జంగం, తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యాధికారిపై విచారణ

***దమ్మపేట రూరల్ ,ఆగస్టు19 ప్రభాతవార్త :***



మండల పశువైద్యాధికారి మన్యం రమేష్‌బాబు పై జిల్లా కలక్టర్ కు అందిన ఫిర్యాదు మేరకు , జిల్లా కలక్టర్ ఆదేశానుసారం శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో విచారణ జరిపారు. పశు సంవర్ధకశాఖ జిల్లా స్థాయి అధికారులు డాక్టర్ బి.పురంధర్, సూపరిండెంట్ జి.వి.కోటేశ్వరరెడ్డి విచారణాధికారులుగా వ్యవహరించారు. మన్యం రమేష్‌బాబుపై వచ్చిన ఆరోపణలు వాస్తవమో కాదో తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసేందుకు మండలానికి వచ్చినట్లు తెలిపారు. ఆధ్యాంతం అత్యంత గోప్యంగా విచారణ జరిగింది. విచారణ ముగిసే సమయంలో స్థానిక గొర్రెల మేకల సంఘం , సర్పంచ్‌ల సంఘం, పాడి పశువుల సంఘం రైతులు విచారణ అధికారులను కలిసి వారి వివరణ ఇచ్చినట్లు సమాచారం. ప్రజా ప్రతినిధులు, స్థానికుల నుండి వివరాలు సేకరించి విచారణ కాఫీని జిల్లా కలక్టర్‌కు నివేదించనున్నట్లు సమాచారం .

# పెదవాగు ప్రాజెక్టు గేటు ఎత్తివేత

***అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:***

అల్పపీడన ప్రభావంతో చెదురు మదురు వర్షాలు పడుతున్న నేపథ్యంలో మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో గల పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకుంటుంది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేటును ఎత్తడం జరిగింది. చుట్టుపక్కల ఎగువ ప్రాంతాల నుండి వర్షపు నీరు 1.5మీటర్‌ల మేర ఎత్తులో ప్రాజెక్టులోకి నీరు చేరుకుంది. ఈ నేపథ్యంలో అధికారులు శుక్రవారం 3వ నెంబర్ గేటు ఎత్తి 4028 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, రొట్టెలు పంపిణీ

**కారేపల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త**

భారత దేశ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా శుక్రవారం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారులు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అదికారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాలు సింగరేణి మండలంలో దిగ్విజయంగా జరుగుతుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, సింగరేణి సర్పంచ్



ఆదెర్ల స్రవంతి, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, కారేపల్లి రూరల సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, వ్సిఐ కుశకుమార్, కామేపల్లి ఎస్ఐ



కిరణ్‌కుమార్, మండల వైద్యాధికారి యాసా హన్మంతరావు, వైద ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తకావిష్కరణ

**వైరా,ఆగస్ట్19,ప్రభాతవార్త:**

వైరాలో ప్రభుత్వ ఆసుపత్రి నందు 75వ స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములుతో కలిసి ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూతకాని జైపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్య రంగానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్ద పీఠ వేస్తున్నారని అన్నారు. వైద్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆధ్వర్యంలో ఆయుష్ ఆరోగ్య కేంద్రాలను అన్ని వసతులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వైరా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నాగరాజు



మాట్లాడుతూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ పాలనలో భాగమైన ఆయుష్ విభాగం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడం కొరకు చేసిన చిన్న ప్రయత్నంలో భాగంగా కరపత్రాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కరపత్రంలో ఆయుష్ ఆరోగ్య కేంద్రాలు వివరాలు అవి ఎక్కడెక్కడ ఉన్నాయని తెలియ పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఏఈ అనిత, ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న వైద్యులు సుచరిత, హోమియో వైద్యురాలు, శిల్ప, సిహెచ్‌వ ధనలక్ష్మి, డిపిఎం శాస్త్రి, స్టాఫ్‌నర్స్ నాగమణి, సూపర్‌వైజర్ అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ప్రపంచ ఫొటోగ్రఫి వేడుకలు



**వైరా,ఆగస్ట్19,ప్రభాతవార్త:**

ప్రపంచ 183వ ఫొటోగ్రాఫి దినోత్సవ సందర్భంగా వైరా మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లకు సన్మానం చేశారు. ముందుగా వారు బైక్ ర్యాలీ నిర్వహించారు. సీనియర్ ఫొటోగ్రాఫి సీనియర్‌లను ఘనంగా సన్మానించారు. లయన్ ఏపూరి రాజారావు పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జీఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి నాగి, చింతలపూడి వెంకటేశ్వరరావవు, కాటేపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.



## వల్లాపురంలో పోస్టాఫీస్ బ్రాంచ్ ప్రారంభం

**వైరారూరల్, ఆగస్ట్19,ప్రభాతవార్త:**



వైరా మండలం వల్లాపురం గ్రామంలో పోస్టాఫీస్ బ్రాంచ్‌ను జిల్లా సూపరిండెంట్ తపాలా కార్యాలయం జి.రవికుమార్ గ్రామ సర్పంచ్ సారమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గ్రామగ్రామాన పోస్ట్ సేవలు వినియోగించుకొని సేవింగ్స్ ఖాతాలు ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని గ్రామస్థులను, ఖాతాదారులను కోరారు. మధిర సబ్ డివిజన్ పోస్టాఫీస్ ఇన్స్‌పెక్టర్ బాజాబాబా మాట్లాడుతూ సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా ప్రజలు ఇబ్బందులు కాకుండా ఉండాలని ఉద్దేశ్యంతో స్థానిక వైరా శాసనసభ్యులు రాములునాయక్, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు కృషితో పోస్టాఫీస్‌ను మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సారమ్మ, ఎంపిపి పావని, ఉప సర్పంచ్ వేమూరి కళ్యాణి, వైరా టిఆర్ఎస్ మండల ఎస్సీల అధ్యక్షులు వేల్పుల మురళి, తుమ్మల సత్యం, తుమ్మల రాణాప్రతాప్, బాజోజి రమణయ్య, అర్జున్‌రావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డేను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

**ముదిగొండ,ఆగస్టు19, ప్రభాతవార్త :**

మండలంలోని వల్లబి, కమలాపురం, అమ్మపేట గ్రామాలలో శుక్రవారం జరిగిన ి డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా పంచాయితీ అధికారి హరిప్రసాద్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. వల్లబి శివాలయం దగ్గర డ్రైనేజీ కాల్వను చూసి పంచాయితీ సిబ్బందికి తగు సూచనలుచేశారు. కమలాపురం గ్రామ పంచాయితీలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిసర ప్రాంతాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతాలను పరిశీలించి పారిశుధ్య పనులను మెరుగుపరచాలని గ్రామ పంచాయితీ కార్యదర్శికితగు సూచనలు చేశారు. అమ్మపేట గ్రామంలో డ్రైడే, హరితహర కార్యక్రమాన్ని సందర్శించి గ్రామ పంచాయితీసిబ్బందికి త్రాగునీరు,పారిశుద్ధ్య, వీధిలైట్ల నిర్వహణపై పలు సూచనలు చేశారు. బ్లీచింగ్, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, లేకుంటే శాఖపరమైన చర్యలు తీసుకఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సూర్యనారాయణ, పోట్ల కృష్ణకుమారి, పోట్ల ప్రసాద్, షేక్ ఇతియాజ్, అవసాని వెంకటేశ్వర్లు, రజిని, ఆ గ్రామాల ఆశా వర్కర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## వెయిట్ లిఫ్టర్‌కు ఎస్ఐ చేయూత

**కారేపల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త**

కూతరు అనారోగ్యానికి గురికావ దంతో కలత చెంది తాను చేస్తున్న ఉద్యోగాన్ని సైతం వదిలి వేసిన క్రమంలో నేడు ఉద్యోగం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న వెయిట్ లిఫ్టర్ కుటుంబానికి కారేపల్లి ఎస్ఐ చేయూత నిచ్చారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిదిలోని పోలంపల్లికి



చెందిన మూతి సుధాకర్ ఆర్మీలో ఉద్యోగం చేసే వాడు ఆర్మీ తరపున 160 కేజీల విబాగంలో జాతీయ స్తాయిలో 4 పతాకాలు సాధించారు ఈ క్రమంలో చివరిసారిగా పాల్గొన్న పోటీలలో బంగారుపతకం గెలిచిన సమయంలో తన కూతురి ఆరోగ్యం బాగాలేదని సమాచారం రావటంతో తాను చేస్తున్న ఉద్యోగానికి సంబందించి ఉన్నతాదికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన స్వ గ్రామమైన పోలంపల్లికి వచ్చాడు దీంతో ఆర్మీ నిబంధనల ప్రకారం సుదాకర్‌ను ఉద్యోగం నుండి తొలగించారు అయితే కుటుంబ ఆర్దిక పరిస్తితి ఇబ్బందికరంగా ఉండటంతోపాటు తిరిగి వెయిట లిఫ్టింగ్‌లో పాల్గొనేందుకు దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నాడు ఎవరైనా దాతలు సెల్ నంబరు 96180 46553ను సంప్రదించాలని కోరారు కాగా సుదాకర్ పరిస్తితిని చూసి మానవతా హృదయంతో ఎస్ఐ కుశకుమార్ ఆర్దిక సహాయం అందజేయడాన్ని పలువురు అబినందించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్‌నాయక్, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత భద్రునాయక్, కానిస్టేబుల్ సీతారాములు, వెంకన్న, పాల్గొన్నారు

## వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం రోగులకు పండ్లు పంపిణీ



**వైరా,ఆగస్ట్19,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామానికి చెందిన నంద్రు వెంకటేశ్వర్లు ద్వితీయ సంవత్సరికం సందర్భంగా వెంకటేశ్వర్లు కుమారులు నంద్రు నాగరాజు, నంద్రు గోపి, కుమార్తె ఇండ్ల బసవమ్మ వైరా ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఏఈ అనిత, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నాగరాజుతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సూతకాని జైపాల్ మాట్లాడుతూ నంద్రు వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు, మున్సిపాలిటీ ఏర్పడితన తర్వాత ఎంతో నిబద్ధత గల కార్మికుడిలా పనిచేశాడని, ఆయన ద్వితీయ సంవత్సరికం సందర్భంగా వారి కుమారులు రోగులకు పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ సుచరిత, మున్సిపాల్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల నిధులు నిర్వహణపై తనిఖీలు



*కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు మొత్తం 64 పాఠశాలలో 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి వరకు పాఠశాలలో నిర్వహణ కొరకు నిధులు మంజూరు, నిర్వహణ ఖర్చులు, చాక్‌పీసులు, స్టేషనరీ, యూనిఫాం కుట్టు కూలీ, పాఠశాల మరమ్మత్తులు, రికార్డులు నిర్వహణ, ఆర్థిక సంవత్సరంలో నిధులు, మంజూరు వాటి ఖర్చులపై కల్లూరులోని మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన బాలాజీ చార్టర్ అకౌంట్స్ కంపెనీ వారు ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం గోపి, జయప్రకాష్, సురేష్‌లతో పాటు ప్రధానోపాధ్యాయులు, సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



స్థానిక విశ్వశాంతి పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ముద్దు ముద్దుగా పంచె కట్టుకొని తలలో నెమలిపించం, పిల్లన గ్రోవి చేతబూని చిన్ని కృష్ణుడిని తలిపించే విధంగా ఆలరిస్తూ ఉట్టి కొట్టారు. అలాగే చిన్నారులు గోపికల వేషదారణతో సందడి చేశారు. పాఠశాలలో శ్రీ కృష్ణ పరమాత్మునికి పాటలు పాడుతూ నృత్యాలు చేయడం జరిగింది. పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వర రావు, సత్యనారాయణలు శ్రీ కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు.

**పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలు :**



సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్‌లోగల శ్రీ కృష్ణుడి ఆలయ ఆవరణలో శ్రీ కృష్టాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో 13వ వ వార్డు కౌన్సిలర్ అద్దంకి అనీల్, 2వ వార్డు కౌన్సిలర్ దేవుళ్ల ప్రవీణ్, 1వ వార్డు కౌన్సిలర్ దేవరపల్లి సూరిబాబు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ



*సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:*

వజ్రోత్సవ వేడుకలలో భాగంగా సత్తుపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రులు, ఆనాదశ్రయాలు, వృద్ధశ్రమాల, సబ్ జైళ్లలో పండ్లు స్వీట్లను శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి వాసవి క్లబ్ అధ్యక్షులు అత్తులూరి పురుషోత్తమరావు ఖైదీలతో మాట్లాడారు. వాసవి మాత దయతో ఈ సేవలు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీరంతా తెలిసో తెలియకో ఇక్కడకు రావాల్సి వచ్చిందని, ఇకపై మంచి ప్రవర్తనతో నడుచుకొని ఇకపై మంచి జీవితాన్ని గడపాలని ఆకాక్షించారు. అనంతరం సబ్ జైలర్ హన్మంతరావు మాట్లాడుతూ వాసకి క్లబ్ వారు పండ్లు పంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సిబ్బంది, వాసవి క్లబ్ సభ్యులు గుడిమెట్ల రామకృష్ణ, పెనుగొండ రమేష్, మాటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పాలు, పండ్లు పంపిణీ



*పెనుబల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని శుక్రవారం వృద్దులు, రోగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహాలక్ష్మి, సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు



*పెనుబల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త ::*

శ్రావణ మాసం మూడవ గురువారం మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారికి స్థానిక సర్పంచ్ భూక్య పంతులి, ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, డప్పు వాయిద్యాలతో, మేళతాళాలతో, భక్తి శ్రద్దలతో మహిళలు సాంప్రదాయాలతో శుక్రవారం నైవేద్యంగా పరమాన్నం తీసుకుని, నెత్తిన పెట్టుకుని బోనాలు సమర్పించారు. చల్లగా చూడాలని ప్రార్ధిస్తూ, మొక్కుబడులు చెల్లించుకున్నారు. సన్నాయి మేళాలతో సాగిన బోనాల పండుగ ప్రదర్శనను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య ప్రసాద్, వంగా చంద్రశేఖర్, గోదా శ్రీనివాసరావు, మరీదు చంద్రశేఖర్, వంగా చెన్నారావు, వంగా నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన ఎమ్మెల్యే సండ్ర



*కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త*

కల్లూరు నందు రూ. 3.5 కోట్లతో నిర్మాణ పనులు జరుగుతునన మినీ స్టేడియం నిర్మాణానికి కృషిచేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హైద్రాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, పురావాస్తు శాఖా మాత్యులు వి. శ్రీనివాసగౌడ్‌ను వారి కార్యాలయం నందు శుక్రవారం కలిసి కోరారు. కల్లూరు మినీ స్టేడియంలో ఇప్పటికే లైటింగ్ పనులతో పాటు పలు మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయడం జరిగిందని, సౌకర్యార్థం డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయాలని, మరి కొన్ని వసతులను ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని ఎమ్మెల్యే సండ్ర మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్‌కు అందజేశారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి బీరవల్లి రఘు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతస్థాయి ఆసుపత్రిని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మార్చి, నూతన భవన నిర్మాణానికి మంజూరు చేసినందుకు వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసిలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## శేషమ్మకు ఘన నివాళులు



*తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త*

నరసరావుపేటలో సిపిఎం సానుభూతిపరురాలు శనక్కాయల శేషమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావులు పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ కోసం ఆమె కుమారులు, కుమార్తెలు పనిచేసారు. ఆ కుటుంబం పార్టీ కోసం పనిచయడంలో ఆమె కృషి చేసిందని చెప్పారు ఆమె మృతి పార్టీకి తీరని లోటు అన్నారు కుటుంబ సభ్యులు ఆమె ఆశయాలను కొనసాగించటమే ఆమెకి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సబ్యులు గుంటుపల్లి వెంకటయ్య, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, పేరసాని వెంకటయ్య, సుంకర కృష్ణయ్య, గోన పెద వీరయ్య, కొమ్మినేని రాంబాబు, కొమ్మూరి వేణుగోపాలరావు, చల్లగుండ్ల కృష్ణ, సుంకర వెంకటేశ్వర్లు,పిన్ని వెంకటేశ్వర్లు సూదా శ్రీను పాల్గొన్నారు

## 9 మంది ఫొటోగ్రాఫర్లకు సన్మానం



*తల్లాడ, ఆగష్టు 19, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండలంలోని 9 మంది ఫోటోగ్రాఫర్లను శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతు ఫోటోగ్రాఫర్లందరికీ ఫోటోగ్రఫీ డే శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసి మిట్టపల్లి నరసింహారావు, పులబాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి వేమిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, నంబూరి కనకదుర్గ ప్రసాద్, సతీష్, కేతేపల్లి భాస్కర్‌రావు, అనుముల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

*తల్లాడ, ఆగష్టు 19, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం దేవిశెట్టి వెంకటేశ్వరరావు కూతురు దీక్షిత పుట్టినరోజు సందర్భంగా 16 మంది నిరుపేదలకు నిత్యావసరాలు అందజేసారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ దీక్షతకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది నిరుపేదలకు నిత్యాసరాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసి మిట్టపల్లి నరసింహారావు, డిసి పులబాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, నంబూరి కనకదుర్గ ప్రసాద్ నూతన సబ్యులు సింగిరికొండ సతీష్, కేతేపల్లి భాస్కర్‌రావు, అనుముల కృష్ణారావు పాల్గొన్నారు.



# పర్యావరణం కలుషితం లేనివిధంగా అనుమతులు ఇవ్వండి




*నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
పర్యావరణం కలుషితం లేనివిధంగా గ్రానైట్ క్వారీల నిర్వాహణకు అనుమతులు ఇవ్వాలని బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, గ్రామస్తులు, పలువురు ఎన్జివోలు డిమాండ్ చేసారు. శుక్రవారం బోదులబండ గ్రామం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ నందు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో బైరు హరనాధ్‌బాబు గ్రానైట్ క్వారీ నిర్వహణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ సభ జరిగింది. ఈ సభకు అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూదన్ అధ్యక్షతన వహించారు. ఈ సభలో బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్ మాట్లాడుతూ గ్రానైట్ క్వారీలో స్దానికులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని, క్వారీ వలన ఎటువంటి పొల్యూషన్ లేకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు. గ్రానైట్ వ్యర్ధాలను నిర్దేశించిన ప్రదేశాలలో వేయాలని, ప్రజలకు ఆరోగ్యపరమైన ఉచిత వైద్య క్యాంపులను ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా వివిద ప్రాంతాలకు చెందిన పలువురు ఎన్జివోలు పర్యావరణ పరిరక్షణ విషయమై అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌కు వినతిపత్రాలను అందచేసారు. ప్రజాభిప్రాయ సేకరణ సంర్భంగా ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు చెప్పిన సలహాలు, సూచనలు తప్పక పాటిస్తామని సదరు గ్రానైట్ క్వారీ యాజమాన్య ప్రతినిధులు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కొత్తగూడెం ఈఈ వి.రవీందర్, ఏఇఇ వెంకటేష్, ఇఎస్ఆర్ బాబునాయక్, ఏఇఎస్ గడ్డం లింగయ్య, గ్రామ ప్రజలు, ఎన్జివోలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాయల పరామర్శ



*నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
ఇటీవల నేలకొండపల్లి, బైరవునిపల్లి, పైనంపల్లి గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన మన్నె సత్యనారాయణ, బల్లి చినవెంకటేశ్వర్లు, దండబోయిన సత్యావతి, పెద్దపాక ఆనందరావు, య ర్రబోయిన రమణ మృతులను పురస్కరించుకుని శుక్రవారం ఆయా గ్రామాలలోని మృతుల చిత్రపటాలకు జిల్లా కాంగ్రేస్ నాయకులు రాయల నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. అలాగే, అనారోగ్యంతో భాదపడుతున్న నేలకొండపల్లి గ్రామంకు చెందిన మండల కిసాన్ కాంగ్రేస్ మాజీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లును ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, నేలకొండపల్లి గ్రామ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రేస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్.ఖాజామియా, మండల కాంగ్రేస్ నాయకులు రాయపూడి నారాయణరావు, భూక్య చిన్ననాయక్, గోపి ఉపేందర్, కోంద్రు క్రాంతి, గోళ్ళ శ్రీనివాసరావు, సైదులు, మండల యువజన కాంగ్రేస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, పెద్దపాక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ



*నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంను పురస్కరించుకుని మండల ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు, వికలాంగులకు, వృద్దులకు పండ్లు, బ్రెడ్స్‌ను ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎస్సై జి.స్రవంతి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ఎంపివో శివ, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, కార్యదర్శి కొమ్మూరి నరేష్, కోశాధికారి వల్లాల ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నాయకులు జనార్దన్‌రావు, కందికొండ శ్రీనివాసరావు, పొట్టపింజర వెంకటేశ్వర్లు, కొత్తకొండ వెంకటేశ్వర్లు, రామగిరి రవి, మారగాని పద్మారావు, మౌలానా, గోవి, వీరబాబు, నాగరాజు, నరేష్, చందు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అందరు సమన్వయంతో పని చేయండి

*నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*



ప్రభుత్వ పధకాలను అందరు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డిఆర్‌డివో శిరీష వెల్లడించారు. శు క్రవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహమీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో అడిషనల్ డిఆర్‌డివో శిరీష మాట్లాడుతూ రాగాస్ నిక్ సాఫ్ట్‌వేర్‌కి ఉన్న మార్పులు వివరించారు.ఫీల్డ్ అసిస్టెంట్‌లు విధులు, టికేహెచ్‌హెచ్ ఉన్నతి మీదసవివరంగా తెలిపారు. ఎంపిడివో మాట్లాడుతూ గ్రామా లలో వ్యాధులు ప్రభలకుండా పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి వెళ్ళి పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శివ, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ఇజిఎస్ ఈసి శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహమీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## మేడేపల్లిలో సొసైటీ చెక్కులు పంపిణీ



*ముదిగొండ,ఆగస్టు19, ప్రభాతవార్త :*
మండలంలోని మేడేపల్లి సొసైటీ పరిధిలో సీతారాంపురం రైతులకు దీర్ఘకాలిక రుణాలను 52మంది సన్న,చిన్న కారు రైతులకు రూ. 25లక్షల చెక్కులను శుక్రవారం ఉదయం మేడేపల్లి సొసైటీ చైర్మన్ పాలేరు మాజీ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రైతులకు అందజేశారు. వీటిని వివిధ రకాల పంటల పెట్టుబడులకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రైతులు చైర్మన్‌కు, సొసైటీ డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కమిటీ సభ్యులు చెరుకుపల్లి బిక్షం, సొసైటీ డైరెక్టర్ పోటు ప్రసాద్, డైరెక్టర్ బాలకోటీ, కొత్తపల్లి నాగార్జున, శ్రీను, సాయిలు, పందుల లచ్చయ్య, సీతారాంపురం,రైతులు పాల్గొన్నారు.

## . పరిసరాల పరిశుభ్రతను ప్రతీ ఒక్కరు పాటించాలి

*తిరుమలాయపాలెం ఆగస్టు 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ బండ్ల విజయసురేష్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు విధిగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ముఖ్యంగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యర్ర పుష్పలత ఉపసర్పంచ్ మోర ఉపేందర్ రెడ్డి, సెక్రటరీ సాలె ఉపేందర్, వార్డు మెంబర్లు, ఆశ వర్కర్స్, అంగన్‌వాడీ టీచర్స్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.




## యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా లింగయ్య



*తిరుమలాయపాలెం,ఆగస్టు 19, ప్రభాతవార్త :*
యాదవ్ హక్కుల పోరాట సమితి మండల అద్యక్షులుగా గోళ్ళ లింగయ్యను ఎంపిక చేసి ఖమ్మం జిల్లా అద్యక్షుడు పానుకుల కోటేష్ యాదవ్ జాతీయ కార్యదర్శి పెరుగు వెంకటరమణ యాదవ్, జిల్లా సలహాదారులు అల్లిక సంతోష్‌యాదవ్‌ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. శుక్రవారం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన గోళ్ళ లింగయ్యను ఎంపీక చేయడం పట్ల యాదవ సంఘం సభ్యులు అభినందించారు. గోళ్ళ లింగయ్య మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో నాకు యాదవ్ పోరాట సమితి మండల అద్యక్ష పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ అనునిత్యం యాదవ సంఘం సమస్యలకు పోరాడుతానని వారు ఆర్దిక అభివృద్ధి చెందడం కోసం కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని యాదవ సంఘం పోరాట సమితి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు కోటేశ్వరరావు, వల్లపు శ్రీనివాసరావు, చిర్ర వీరబాబు, సంపసాల బాబు, బట్ట వెంకటేష్, బుర్ర శ్రీనివాస్,వల్లపు గోపి, జాల నాగయ్య, నడ్డి ఉపేందర్, గోళ్ళ ఉపేందర్, గోళ్ళ మహేష్, గోళ్ళ భాస్కర్, సింగణబోయిన నాగరాజు, మండల యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



*తిరుమలాయపాలెం, ఆగస్టు 19, ప్రభాతవార్త :*
మండల కేంద్రంలో శుక్రవారం183వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మండల ఫోటోగ్రపీ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కెమెరా సృష్టికరనత లుహిస్‌డాగురె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు అందరికి పంచారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బోడా



మంగీలాల్ నాయక్, ఏఎస్ఐ రాఘవయ్యలు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ.... ఫోటోగ్రాపర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని తమ వృత్తిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈసందర్బంగా మండల అద్యక్షులు బోడపట్ల సతీష్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.... ఫోటోగ్రాపర్లు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఫోటోగ్రపీని వృత్తిగా చేసుకొని జీవిస్తున్నారని,ప్రభుత్వ ఫోటోగ్రాపర్లను గుర్తించి ఆదుకోవాలని కోరారు.సీనియర్ ఫోటోగ్రాపర్లకు సన్మానం చేశారు. ప్రపంచ ఫోటోగ్రపీ డే పురస్కరించుకొని జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఖమ్మంలో జరిగిన వేడుకల్లో మండలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాపర్లు ఎల్ ప్రవీణ్‌కుమార్, ఎల్ కిషోర్, సీనియర్ ఫోటోగ్రాపర్లుగా గుర్తించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాపర్లు మేకల చంద్రశేఖర్, బిక్కన్ పాషా,జి శంకర్, కొండ నాగరాజు, తాళ్ళపల్లి శ్రీను, రాము,అజిత్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సత్తాచాటాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

<u>ఖమ్మంవిద్యావిభాగం ఆగస్ట్ 19 ప్రభాతవార్త</u>

భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల ఫైనల్ పోటీలు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో శుక్రవారం కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించి వారి ప్రతిభను వెలికితీసి తద్వారా వారు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలనే ఉద్దేశ్యంతో క్రీడా పోటీల నిర్వహణ చేపట్టామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌ను పాఠశాలల విద్యార్థులు ఆటల పోటీల నిర్వహణకు సహకరించారన్నారు. టీమ్ ఈవెంట్‌ల విజేతలకు ఉమ్మడిగా మెడల్, కప్ వస్తాయని, అదే అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చెస్, స్విమ్మింగ్, రన్నింగ్ తదితర ఆటలకు ఒక్కరే 5 నుండి 6 రోజు వచ్చి ఆడాలని అన్నారు. వైరాలో ఇండోర్ స్టేడియం ఉందని, మధిర, కల్లూరులలో త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందని వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు సత్తాచాటలన్నారు. మెడల్స్ గెలుచుకోవచ్చన్నారు. జిల్లాలో డే, రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నట్లు, విద్యార్థులు ఆటల్లో పాల్గొనేలా పాఠశాలలు ప్రోత్సహించాలని, ఎక్కడ టోర్నమెంట్స్ జరిగితే అక్కడకు తమ పిల్లలను పంపాలని తల్లిదండ్రులకు తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియం ఎప్పుడు తెరిచే ఉంటుందని, నగర పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థులు ఉచితంగా సదుపాయాలను పొందవచ్చని, కార్యక్రమంలో నగర మేయర్, సుడా ఛైర్మన్‌లు, బ్యాడ్మింటన్ ఆడి క్రీడలను ప్రోత్సహించారు. క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామరెడ్డి, కార్పొరేటర్ కె.మురళి, సిఎంఒ రాజశేఖర్, ఖమ్మం బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పల్‌రెడ్డి, ట్రెజరర్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.










# పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ సర్కిల్స్ శిక్షణ ఏర్పాటు చేయాలి

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

<u>భద్రాచలం ప్రభాతవార్త :</u>

యువజన శిక్షణ కేంద్రం భద్రాచలం మరియు ఖమ్మంలలో గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు పోటీ పరీక్షలకు సంబంధించిన కోర్సులలో స్టడీ సర్కిల్స్ శిక్షణ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు తమ ఛాంబర్‌లో నిరుద్యోగ గిరిజన యువతి, యువకుల కొరకు స్టడీ సర్కిల్స్‌కు సంబంధించిన శిక్షణ ఇచ్చే సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి, యువకులకు పోటీ పరీక్షలు సంబంధించాలని ఫౌండేషన్ కోర్సులో భాగంగా బీటెక్, డిగ్రీ చదివిన యువతకు సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణ ఇచ్చి కనీస వేతనం నెలకు రూ.20 వేల అందించి ఉపాధి కల్పించుటకు సంబంధిత కంపెనీ ప్రతినిధులు, గిరిజన యువతి, యువకులకు కావలసిన నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, కావలసిన వసతులు కంపెనీల వివరాల గురించి ప్రత్యేకంగా చర్చించి, దీనికి సంబంధించిన శిక్షణ భద్రాచలం, ఖమ్మం వైటిసిలలో త్వరలో ప్రాంభించడాఆనికి ప్రణాళికలను రూపొందించాలని, జేగిఎం హరికృష్ణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు హరిత, నిరంజన్, రాజేష్, ఫనీంద్ర, నగేందర్, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న రూరల్ రవాణా పథకాలు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి

## -ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు

<u>భద్రాచలం ప్రభాతవార్త :</u>

నిరుద్యోగ గ్రామీణ యువకుల కొరకు గ్రామీణ రూరల్ రవాణా పథకం, కింద మంజూరైన 26 మంది లబ్ధిదారుల పథకాలు పెండింగ్‌లో ఉన్నావని, వాటిని త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు తన ఛాంబర్‌లో గ్రామీణ రూరల్ రవాణా పథకం కింద మంజూరైన పథకాల గురించి సంబంధిత ఎల్‌డిఎం మరియు ఎస్బిఐ చీఫ్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లతో ఆయన మాట్లాడుతూ ఆర్టీపీ పథకం కింద మంజూరైన 26 మంది అబ్ధిదారులకు సంబంధించిన డాక్యుమెంటేషన్, వారం రోజుల్లో పూర్తి చేసి, గ్రౌండింగ్ చేయాలని ఆయన అన్నారు. ఒకవేళ గ్రౌండ్ చేయకపోతే దానికి సంబంధించిన కారణాలు తెలుపుతూ ఐటీడీఏకి తిరిగి పంపించాలని ఆయన తెలుపుతూ, ఆలస్యం చేయకుండా వెంటనే కంప్లీట్ చేయాలని ఆయన తెలుపుతూ దీనికి సంబంధిచిన సమావేశం ఈనెల 29 నాడు నిర్వహించడం జరుగుతుందని ఈ లోపల పెండింగ్లో ఉన్నవి అన్ని కంప్లీట్ అయ్యేవిధంగా సంబంధిత చీఫ్ మేనేజర్లు ఫీల్డ్ ఆఫీసర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డెవిల్ రాజ్, ఎస్ఓ సురేష్ బాబు, ఎల్‌డిఎం రామిరెడ్డి, చీఫ్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్‌తో ఎందుకు పనిచేయించలేకపోతున్నారు

## - ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

## - ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ అనుదీప్

<u>కొత్తగూడెం, ఆగస్టు 19 - ప్రభాతవార్త:</u>

ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, కాంట్రాక్టర్‌తో ఎందుకు పని చేయించడం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోగుల ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు అందుతున్న ఆహార పదార్థాలు ఏ విధంగా ఉంటున్నాయని అడిగారు. వ్యాధిగ్రస్తులకు గ్లూకోజ్ పెట్టే స్టాండ్‌లు ఇంత వరకు ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని ప్రశ్నించారు. మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేదని, చూసి చెప్తే తప్ప చేయరా, జీతాలు తీసుకుంటున్నారు కదా అంటూ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను నిలదీశారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ కుమారస్వామి, డీఎంహెచ్‌వో దయానందస్వామి, ఆస్పత్రుల పర్యవేక్షణ అధికారి ముక్కంటేశ్వరరావు, కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొన్నారు.





## పాఠశాలల్లో

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

<u>మధిర, ఆగస్టు 19, ప్రభాతవార్త :</u>

మధిర శ్రీకృష్ణఅష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలో పలు పాఠశాలల్లో ఆలయాలలో వేడుకలను నఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భరత్ టెక్నో సూనకల్ మిలీనియం టాలెంట్ స్కూల్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల వేషదారణలో ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయాపాఠశాల ప్రిన్సిపల్‌లు మాట్లాడుతూ.... సాంస్కృతి సాంప్రదాయాలను బావితరాలకు అందించడంలో ప్రతి ఒక్కరు బాద్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉన్నదన్నారు. విద్యార్థులలో ఉన్న కళను వెలికి తీయడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

# ఫొటోగ్రఫీ డే వేడుకలను ప్రారంభించిన మేయర్

<u>కార్పొరేషన్ ఆగస్టు 19 ప్రభాతవార్త</u>

స్వాతంత్ర వజ్రోత్సవ దినోత్సవాల్లో భాగంగా ఆగస్ట్ 19న 183 ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై రిబ్బన్ కట్‌చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖమ్మంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణ, మడల కమిటీల సహకారంతో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలలో జెండా పండుగ అందమైన మన ఖమ్మం అనే అంశాలపై ఫొటో గ్రాఫర్లకు అవార్డును ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు నాగరాజుదేవర, వేములూరి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూదన్ ఎం.ఎల్.సి. తాతా మధుసూదన్‌రావు, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, టీఎస్జీటిస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ అఫ్జల్ హసన్, ఆర్.వి.సాగర్‌లు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఉత్తమ ఫొటోగ్రాఫర్‌లకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.హుస్సేన్, అశోక్, వెంకట్, మర్రె నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.ఉస్మాన్‌లు పాల్గొన్నారు.

